

సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com

నల్గొండ
యాదాద్రి
సూర్యాపేట

బుధవారం 31 డిసెంబర్ 2025 పేజీలు 8


# వైభవంగా నారసింహుడి వైకుంఠ ద్వార దర్శనం









యాదగిరి కొండ, మేజర్ న్యూస్ఃవైకుంఠ ఏకాదశి సందర్భంగా ప్రముఖ పుణ్యక్షేత్రమైన యాదగిరిగుట్ట లో మంగళవారం లక్ష్మీ సమేత నారసింహుడు భక్తులకు ఉత్తర ద్వార దర్శనమిచ్చాడు.సరిగ్గా ఉదయం 5.40 నిమిషాలకు ఉత్తర ద్వారం గుండా స్వామివారు భక్తులకు దర్శనమిచ్చారు..యాదగిరిగుట్టలో దాదాపు 2గంటల పైగా ఉత్తర ద్వార దర్శనమిచ్చాడు నరసింహుడు.అలాగే అనుబంధ పాతగుట్ట ఆలయంలో సైతం దాదాపు ద 2 గంటలకు పైగా వైకుంఠ ద్వారం ద్వారా భక్తులకు నరసింహుడు దర్శనమిచ్చాడు. ( వార్త 2వ పేజీలో)

# పనిప్రదేశాల్లో మహిళల రక్షణే ధ్యేయం

## అడిషనల్ కలెక్టర్ కే.సీతారామారావు



**సూర్యాపేట టౌన్, మేజర్ న్యూస్ః** స్త్రీలను పనిచేసే ప్రదేశాల్లో గౌరవించడం మన సంప్రదాయం అని అదనపు కలెక్టర్ కె సీతారామారావు అన్నారు. మంగళ వారం సమీకృత జిల్లా కలెక్టరేట్ కార్యాలయ సముదాయంలోని సమావేశ మందిరంలో జిల్లా స్త్రీ మరియు శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జరిగిన పని ప్రదేశంలో లైంగిక వేధింపుల నివారణ, నిషేధము మరియు పరిష్కార చట్టంపై అవగాహన మరియు శిక్షణ కార్యక్రమం సందర్భంగా అదనపు కలెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొని ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి ప్రసంగించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ పనిచేసే చోట మహిళలకు సురక్షితమైన వాతావరణం కల్పించడం మరియు వారి గౌరవానికి భంగం కలగకుండా చూడటం ప్రతి సంస్థ బాధ్యత అని అన్నారు, ప్రభుత్వ, ప్రైవేటు సంస్థల్లో పనిచేస్తున్న మహిళలు తమ హక్కుల పట్ల, చట్టాల పట్ల పూర్తి అవగాహన కలిగి ఉండాలని ఆయన సూచించారు. అంతర్గత ఫిర్యాదుల కమిటీ 10 మంది కంటే ఎక్కువ సిబ్బంది ఉన్న ప్రతి కార్యాలయంలో తప్పనిస రిగా అంతర్గత ఫిర్యాదుల కమిటీని ఏర్పాటు చేయాలని ఆదేశించారు. మహిళలు ఏదైనా వేధింపులకు గురైతే నిర్భయంగా ఫిర్యాదు చేయాలని కోరారు. చట్టపరమైన రక్షణ: 2013 (మిగతా వార్త 2వ పేజీలో)

# మున్సిపల్ ఎన్నికలకు తొలిఅడుగు

- ఓటర్ల జాబితా షెడ్యూల్ విడుదల
- జిల్లాలో 8 మున్సిపాలిటీలు,182 వార్డులు




**నల్గొండ జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్ః** తెలంగాణ రాష్ట్రంలో మున్సిపల్ ఎన్నికల ప్రక్రియ అధికారికంగా ప్రారంభమైంది. ఈ మేరకు రాష్ట్ర ఎన్నికల సంఘం (టీఎస్ ఈసి) 29 డిసెంబర్ 2025 ఓటర్ల జాబితా తయారీ, ప్రచురణకు సంబంధించిన షెడ్యూల్ ను విడుదల చేసింది. జిల్లాలో 8 మున్సిపాలిటీలకు 182 వార్డులకు ఈ ప్రక్రియ వర్తించనుంది. ఎన్నికల సంఘం అధికారులు అసెంబ్లీ నియోజకవర్గాల ఓటర్ల జాబితా 01-10-2025 నాటి డేటా ఆధారంగా మున్సిపల్ వార్డుల వారిగా ఫోటోలతో కూడిన ఓటర్ల జాబితాను సిద్ధం చేయాలని ఆదేశించింది. ఈసీఐ పోలింగ్ స్టేషన్ల డేటా మున్సిపాలిటీల వారిగా క్రమబద్ధీకరణ డిసెంబర్ 30,31న, వార్డుల వారిగా పోలింగ్ స్టేషన్ల డేటా విభజన, మున్సిపాలిటీ వార్డుల వారీగా ఓటర్ల జాబితా రూపకల్పన ముసాయిదా ఓటర్ల జాబితా ప్రచురణ అభ్యంతరాల సేకరణ 1జనవరి 2026 స్వీకరించి రాజకీయ పార్టీల ప్రతినిధులతో జిల్లా స్థాయి సమావేశం జనవరి ఐదు నుండి ఆరు వరకు నిర్వహించడంతోపాటు తుది జాబితాను జనవరి 10 నాటికి పూర్తి చేయాలని ఎన్నికల కమిషన్ ఆదేశించినట్లు సమాచారం. నల్గొండ మున్సిపాలిటీలో 48 వార్డులు, మిర్యాలగూడ మున్సిపాలిటీలో 48 వార్డులు, దేవరకొండ 20, నాగార్జునసాగర్ 12, చిట్యాల 12, హాలియా 12, చండూర్ 12, నకిరేకల్ 20 కార్డులకు ఎన్నికలు జరగనున్నాయి. జనవరి 1న విడుదల కానున్న ముసాయిదా ఓటర్ల జాబితా పై అభ్యంతరాలు లేదా సవరణలు ఉంటే సంబంధిత నోటీసు బోర్డు ద్వారా తెలియజేయవచ్చని పేర్కొన్నారు. అన్ని సవరణలు పూర్తిచేసిన ఓటర్ల జాబితా జనవరి 10వ తేదీన తుది జాబితా ప్రకటించిన అనంతరం ఈ జాబితా ఆధారంగానే త్వరలో జరగబోయే మున్సిపల్ ఎన్నికల నిర్వహణ ఉండనున్నట్లు సమాచారం.

# వైభవంగా నారసింహుడి వైకుంఠ ద్వార దర్శనం

## వేడుకల్లో పాల్గొన్న మంత్రులు శ్రీధర్ బాబు, సురేఖ

**యాదగిరి కొండ, మేజర్ న్యూస్ః** వైకుంఠ ఏకాదశి సందర్భంగా ప్రముఖ పుణ్యక్షేత్రమైన యాదగిరిగుట్ట లో మంగళవారం లక్ష్మీ సమేత నారసింహుడు భక్తులకు ఉత్తర ద్వార దర్శనమిచ్చాడు.సరిగ్గా ఉదయం 5.40 నిమిషాలకు ఉత్తర ద్వారం గుండా స్వామివారు భక్తులకు దర్శనమిచ్చారు..యాదగిరిగుట్టలో దాదాపు 2గంటల పైగా ఉత్తర ద్వార దర్శనమిచ్చాడు నరసింహుడు.అలాగే అనుబంధ పాతగుట్ట ఆలయంలో సైతం దాదాపు 2 గంటలకు పైగా వైకుంఠ ద్వారం ద్వారా భక్తులకు నరసింహుడు దర్శనమిచ్చాడు. యాదగిరిగుట్ట ఆలయ పునర్నిర్మాణం కాక ముందు ఉత్తర ద్వారం లేకపోవడంతో తూర్పు గుండా స్వామి వారు దర్శనమిచ్చేది..ఆలయ పునర్నిర్మాణం లో భాగంగా నలుదిక్కుల గోపురాలు నిర్మించడంతో స్వామి వారు ఉత్తర ద్వారము గుండా దర్శనమిచ్చారు..వైకుంఠ ఏకాదశి పర్వదినం రోజున స్వామివారు వైకుంఠ ద్వారదర్శనం ఇస్తుండటంతో స్థానికులతో పాటు, భక్తులు అధికముగా తరలివచ్చారు.. స్వామి వారు వైకుంఠ ద్వారం ద్వారా దర్శనమిస్తుండటంతో భక్తుల నారసింహ నామ స్మరణతో ఆలయ తిరువీధులు మార్మోగాయి. ఈ వేడుకలలో శ్రీమతి కొండ సురేఖ, దేవాదాయ శాఖామాత్యులు, శ్రీ దుద్దిళ్ళ శ్రీధర్ బాబు, ఐ.టి. శాఖామాత్యులు, శ్రీ బీర్ల అయిలయ్య, ఆలేరు శాసనసభ్యులు మరియు ప్రభుత్వ విప్,



శ్రీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, భువనగిరి పార్లమెంట్ సభ్యులు, శ్రీమతి శైలజా రామయ్యర్, ప్రిన్సిపల్ సెక్రటరీ, శ్రీ రామక్రిష్ణరావు, చీఫ్ సెక్రటరీ, శ్రీ శ్రీనివాస రాజు, పి.ఎస్. టూ సి.ఎమ్., శ్రీ జి. హనుమంతరావు. యాదాద్రిభువనగిరి జిల్లా కలక్టరు, శ్రీ ఆకాంక్ష్ యాదవ్, సూపరిన్ టెన్ డెంట్ ఆఫ్ పోలీస్ వారలు వైకుంఠ ఏకాదశి సందర్భంగా ద్వారదర్శనములో పాల్గొన్నారు. అనువంశిక ధర్మకర్త శ్రీ బి. నరసింహమూర్తి, కార్యనిర్వహణాధికారి, ఎస్. వెంకటరావు, రిటైర్డ్ ఐఎఎస్.. ఉప కార్యనిర్వహణాధికారి, సహాయ కార్యనిర్వహణాధికారులు, పర్యవేక్షకులు ఇతర ఉద్యోగ సిబ్బంది పాల్గొన్నారు.

# యూరియా పంపిణీలో ఇబ్బందులు ఉండవు

## అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్

**నల్గొండ జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్ః** రబీ సీజన్ కి సంబంధించి యూరియా పంపిణీలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని రెవెన్యూ అదనపు కలెక్టర్ జే. శ్రీనివాస్ అన్నారు. ఈ రబీసీజన్లో రైతులకు యూరియా సరఫరా, యూరియా పై ఏర్పాటు చేసిన “ఫర్టిలైజర్ బుకింగ్ యాప్” పై మంగళవారం ఉదయాదిత్య భవన్ లో ఏర్పాటుచేసిన శిక్షణ కార్యక్రమం సమావేశానికి హాజరయ్యారు. జిల్లాలో యూరియాకు ఎలాంటి కొరత లేదని, రైతులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరంలేదని ఆయన అన్నారు. యూరియా కోసంరైతులు గతంలో లాగా క్యూ లైన్ లలో నిలబడాల్సిన అవసరం లేదని, ప్రభుత్వం తీసుకువచ్చిన “ఫర్టిలైజర్ బుకింగ్ యాప్ ” రైతులకు ఎంతో సౌకర్యంగా ఉందని తెలిపారు. ఈ యాప్ ద్వారా కూర్చున్న చోటు నుండే ఏ షాపులో ఎంత యూరియా అందుబాటులో ఉందో తెలుసుకోవచ్చని, అంతేకాక ఏ డీలర్ వద్ద ఎంత స్టాక్ ఉందో వెంటనే తెలిసిపోతుందని అన్నారు .ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఫెర్టిలైజర్ బుకింగ్ యాప్ వల్ల యూరియా క్రమబద్ధీకరణ సైతం చేసుకోవచ్చని, అలాగే ఏ పంటకు ఎంత యూరియా వేయాలో కూడా యాప్ లో అందుబాటులో ఉందని, నల్గొండ జిల్లాలో ఫర్టిలైజర్ బుకింగ్ యాప్ విజయవంతంగా నిర్వహిస్తున్నప్పటికీ ఈ యాప్ పై ఇంకా విస్తృత ప్రచారం చేయాలని చెప్పారు.రైతులు అనవసరంగా ఎక్కువ మొత్తంలో యూరియా వాడితే భూమి సారవంతం కోల్పోయి దిగుబడి తగ్గే అవకాశాలు ఉన్నాయని, ఈ విషయం రైతులకు అవగాహన కల్పించాలని అన్నారు. జిల్లాలో యూరియా పంపిణీని ఎప్పటికప్పుడు జిల్లా కలెక్టర్ స్థాయిలో పర్యవేక్షించడం జరుగుతున్నదని ఆయన వెల్లడించారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలోని అన్ని ఫర్టిలైజర్ అమ్మకం కేంద్రాల వద్ద అదనపు కౌంటర్లు ఏర్పాటు చేయాలని, షామియానా, తాగునీరు ఏర్పాటు చేయాలని, ప్రతి కేంద్రం లో కనీసం మూడు కౌంటర్లు



ఏర్పాటు చేయాలని చెప్పారు. ఉదయం 6 గంటల నుండే యూరియా అమ్మకాలు ప్రారంభించాలని, యూరియా సరఫరా సక్రమంగా నిర్వహించేందుకు మండల, డివిజన్ స్థాయిలో ప్రత్యేక అధికారులను నియమించడం జరిగిందని తెలిపారు. డీలర్ రైతులు యాప్ ద్వారా బుక్ చేసుకొన్న ఐడి నెంబర్ ఆధారంగా యూరియాను పంపిణీ చేయాలని, ఒకవేళ ఎవరైనా రైతు యాప్లో బుక్ చేసుకోకుండా నేరుగా ఫర్టిలైజర్ కేంద్రానికి వచ్చినట్లయితే రైతులకు సహకరించి యాప్ లో బుక్ చేసుకునే విధంగా చూడాలన్నారు. యూరియాను బ్లాక్ మార్కెటింగ్ చేయవద్దని, అవసరం ఉన్నంత మేరకే యూరియాను ఇవ్వాలని, ఇతర వినియోగాలకు యూరియా వాడినట్లు తెలిస్తే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని, యూరియా కోసం రైతులు క్యూ లైన్లలో ఉండకుండా చూసుకోవాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయన ఖరీఫ్ ధాన్యం సేకరణ పై సమీక్షించారు.జిల్లా వ్యవసాయ అధికారి శ్రవణ్, జిల్లా సహకార అధికారి పత్యా నాయక్, దేవరకొండ ఆర్ డి ఓ రమణా రెడ్డి, పౌరసరఫరాల జిల్లా అధికారి వెంకటేష్, మార్క్ఫెడ్ డి ఎం జ్యోతి, వ్యవసాయ సహాయ సంచాలకులు, వ్యవసాయ అధికారులు, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల సీఈవోలు, తహసిల్దార్లు, తదితరులు ఈ సమావేశానికి హాజరయ్యారు .

# కన్నుల పండువగా వైకుంఠ ఏకాదశి వేడుకలు

చింతపల్లి, మేజర్ న్యూస్ః ముక్కోటి ఏకాదశి సందర్భంగా మంగళవారం చింతపల్లి మండల వ్యాప్తంగా అన్ని గ్రామాలలో , అన్ని దేవాలయాలలో ఆలయ కమిటీ వాళ్ళు ఉత్తర ద్వార దర్శనం ఏర్పాటు చేశారు. మాల్ వెంకటేశ్వర్ నగర్ కొండపైన వెంకటేశ్వర స్వామికి ఉదయము పంచామృతాలతో అభిషేకం చేశారు. పూజ అనంతరం ఉత్తర ద్వార దర్శనం ద్వారా భక్తులు దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ చైర్మన్ ఊరే. లక్ష్మణ్ శ్రీదేవి దంపతులు, సర్పంచ్ కాశగోని. వెంకటయ్య హేమలత దంపతులు స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ సభ్యులు, పూజారులు పాండియన్ పంతులు,శ్రీకాంత్ శర్మ ,దేవాలయ కమిటీ సభ్యులు, వివిధ గ్రామాల ప్రజలు ,భక్తులు పాల్గొన్నారు. అదేవిధంగా వింజమూరు కలియుగ హరిహర క్షేత్రంలో ఉత్తర ద్వార దర్శనం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మాల్ వెంకటేశ్వర్ నగర్ పూజారి మోకరాల .శ్రీకాంత్ శర్మ , వింజమూరు హరిహర క్షేత్రం పూజారి. గోపి శర్మ మాట్లాడుతూ మంగళవారం ఉత్తర ద్వార దర్శనం చేసుకోవడం ప్రజలు చేసుకున్న అదృష్టమని వారు అన్నారు.వైకుంఠ



ఏకాదశి నాడు భక్తులు కఠినమైన ఉపవాసం పాటిస్తారు. రోజంతా ఆహారం, నీరు తీసుకోకుండా ఉంటారు. ఉదయం ప్రార్థనలు, ఆచారాలు చేసిన తర్వాత ‘ద్వాదశి’ అని పిలువబడే మరుసటి రోజు ఉపవాసం విరమిస్తారు.

## పనిప్రదేశాల్లో మహిళల రక్షణే ధ్యేయం

(మొదటిపేజీ తరువాయి)

చట్టం ప్రకారం వేధింపులకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకునే అవకాశం ఉందని, మహిళలకు పని ప్రదేశాల్లో ఆత్మగౌరవంతో కూడిన వాతావరణాన్ని అందించడమే ఈ చట్టం ముఖ్య ఉద్దేశమని వివరించారు.తదుపరి పోస్ యాక్ట్ -2013 చట్టం కమిటీ చైర్మన్, డిప్యూటీ సీఈవో శిరీష మాట్లాడుతూ మహిళ ఉద్యోగుల పట్ల గౌరవంగా ఉండాలని మహిళలను తక్కువగా, చులకనగా చూడటం, సైగలు చేయటం, అసభ్యకరంగా తాకటం, సెల్ ఫోన్లో అసభ్య మేసెజ్ లు పంపిస్తే ఇబ్బంది పడకుండా మానసికంగా లో లోపల కుమిలి పోకుం డా ధైర్యంగా కమిటీ ముందుకు వచ్చి ఫిర్యాదు చేయవచ్చని, అట్టి ఫిర్యాదులను స్వీకరించి రహస్యంగా దర్యాప్తు జరిపించి బాధితులకు న్యాయం చేయటం జరుగుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా స్త్రీ, శిశు సంక్షేమ అధికారి నరసింహారావు, కమిటీ సభ్యులు దయానంద రాణి, శంకర్ నాయక్, జిల్లా ట్రెజరీ అధికారి రవికుమార్, కలెక్టరేట్ పరిపాలన అధికారి సుదర్శన్ రెడ్డి, టీఎన్జీవోస్ జనరల్ సెక్రటరీ దున్న శ్యామ్, కార్యాలయ అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బొకేలు, శాలువలు తీసుకురావద్దు



**భువనగిరి ప్రతినిధి, మేజర్ న్యూస్ః** నూతన సంవత్సరం సందర్భంగా అధికారులు, ప్రజాప్రతినిధులు,ప్రజలు బొకేలు,శాలువాలు, పుష్పగుచ్ఛాలు అందించి శుభాకాంక్షలు తెలపడం సహజమని, అయితే వాటికి బదులుగా పేద విద్యార్థులకు ఉపయోగపడేలా నోట్ పుస్తకాలు, పెన్నులు, పెన్సిళ్లు, దుప్పట్లు ఇతర సామగ్రి ఇవ్వాలని జిల్లా కలెక్టర్ వి హనుమంతరావు సూచించారు. పేద విద్యార్థులకు చేదోడువాదోడుగా నిలవాలని, వాటిని త్వరలో విద్యార్థులకు పంపిణీ చేయడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు.పేద పిల్లలకు విద్యా సామాగ్రి ఇవ్వడం ద్వారా పిల్లల చదువుకు ఉపయోగ పడుతాయని, చలి కాలం దుప్పట్లు అందిచడం వలన వారి ఆరోగ్యరక్షణకు ఉపయోగపడతాయని తెలిపారు.

## వైభవంగా వైకుంఠ ఏకాదశి వేడుకలు



**కోదాడ, మేజర్ న్యూస్ః** కోదాడ నియోజకవర్గ వ్యాప్తంగా ముక్కోటి ఏకాదశి వేడుకలు భక్తులు ఘనంగా జరిపారు.కోదాడ పట్టణం లో ముక్కోటి ఏకాదశిని పురస్కరించుకొని వైష్ణవాలయాలు భక్తులతో కిటకిటలాడాయి. ఆలయాలు అన్ని గోవిందా, గోవిందా నామస్మరణలతో మారుమోగాయి.ప్రధాన రహదారిపై ఉన్న ప్రసిద్ధ శ్రీ కోదండ రామాలయం ఆధ్యాత్మిక శోభతో విరాజిల్లింది. తెల్లవారుజామునే స్వామివారికి విశేష అభిషేకాలు, అలంకరణలు నిర్వహించిన అనంతరం భక్తుల కోసం ‘ఉత్తర ద్వార దర్శనం కల్పించారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ కమిటీ వారు ప్రత్యేక క్యూ లైన్లు, మంచినీటి సౌకర్యం ఏర్పాటు చేశారు.

## ఉచిత నట్టల నివారణ మందుల పంపిణీ

**చింతపల్లి, మేజర్ న్యూస్:** చింతపల్లి మండలం చాకలి శేరిపల్లి గ్రామంలో గొర్రెలకు మేకలకు ఉచితంగా నివారణ మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ మాచర్ల. శ్రీశైలం మాట్లాడుతూ గొర్రెల పెంపకం దారులు దీన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు ఉప సర్పంచ్ పడాల .వెంకటయ్య,. పశు వైద్య సిబ్బంది లైవ్ స్టాక్ అసిస్టెంట్ జీవన్, వేముల కిరణ్, గొర్రెల పెంపకం దారుల సంఘం అధ్యక్షుడు బూడిది. వెంకటయ్య, ఆకుల. జగతయ్య, గొర్రెల కాపర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఉమ్మడి గురుకుల ప్రవేశాలకు గోడపత్రిక ఆవిష్కరణ

**నల్గొండ జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్:** వివిధ తరగతుల్లో ప్రవేశానికై ఫిబ్రవరి 22,2026 న నిర్వహించనున్న ఉమ్మడి గురుకుల ప్రవేశ పరీక్షకు జిల్లాలో అర్హత ఉన్న విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని రెవిన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్ కోరారు.మంగళవారం ఆయన తన ఛాంబర్ లో ఉమ్మడి గురుకుల ప్రవేశ పరీక్ష టీజీ సెట్- 2026 పై రూపొందించిన గోడ పత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆదనపు కలెక్టర్ మాట్లాడుతూ తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్, ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్,బి సి వెల్ఫేర్ రెసిడెన్షియల్, మహాత్మ జ్యోతిబాపూలే పాఠశాలల్లో 5 వ తరగతిలో ప్రవేశానికై, అదేవిధంగా 6 నుండి 9వ తరగతి వరకు ఖాళీగా ఉన్న సీట్లలో అడ్మిషన్ల కై ,మల్కాజిగిరి ఫైన్ ఆర్ట్స్( బాలురు/ బాలికల) పాఠశాలలో 5 వ తరగతి నుండి 9 వ తరగతి వరకు ప్రవేశం కొరకై, జగద్గిరిగుట్ట సైనిక్ స్కూల్ (బాలికలు) పాఠశాల, రుక్మాపూర్ సైనిక్ స్కూల్ (బాలుర) పాఠశాలలో ప్రవేశాని కై ఫిబ్రవరి 22 ,2026 న ఉమ్మడి గురుకుల ప్రవేశ పరీక్షను నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఇందుకు సంబంధించి ఈనెల 11 నుండి ఆన్లైన్ దరఖాస్తులు ప్రారంభమయ్యాయని, జనవరి 21 లోగా దరఖాస్తు చేసుకోవచ్చని వెల్లడిం చారు .ఈ పరీక్షలకు దరఖాస్తు చేసుకునే వారు దరఖాస్తు తో పాటు ,100 రూపాయల ఫీజును చెల్లించాలని, జిల్లాలోని ఆసక్తి ఉన్న విద్యార్థుల తల్లిదండ్రులు వెబ్సైట్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని కోరారు.జిల్లా విద్యాశాఖ అధికారి బిక్షపతి, గృహ నిర్మాణ శాఖ పిడి రాజ్ కుమార్, జిల్లా గిరిజన సంక్షేమ అధికారి చత్రు నాయక్, సాంఘిక సంక్షేమ డిడి శశికళ, ఆర్సివోలు, ఉన్నారు.



## త్రాగునీటి సమస్య పరిష్కారానికి కృషి ..



**నూతనకల్,మేజర్ న్యూస్:** గ్రామంలో త్రాగునీటి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని సర్పంచ్ మహేశ్వరం మల్లికార్జున్ అన్నారు.మంగళవారం మండల కేంద్రంలోని ఒకటి,రెండు,మూడు వార్డులలో త్రాగునీటి సమస్య ఉందని గ్రామస్తులు సర్పంచ్ దృష్టికితేవడంతో శివాలయం వద్ద ఉన్న బోరుకు విద్యుత్ మోటార్ ను ఏర్పాటుచేసి సమస్యను పరిష్కరించారు.గ్రామంలో ఎలాంటి సమస్యలు ఉన్నా తన దృష్టికి తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ నాగం సరితాసుధీర్ రెడ్డి,వార్డు సభ్యులు ఉప్పుల వీరుయాదవ్, బండపల్లి సురేందర్, దానబోయిన మంగమ్మ,కనకం వెంకటమ్మ, గ్రామస్తులు కాప రవికుమార్,యాస పుల్లారెడ్డి, గ్రామపంచాయతీ సిబ్బంది ఉన్నారు.

## కుల మతాలకతీతంగా కలిసి ఉండాలి



**మోత్కూర్, మేజర్ న్యూస్:** కులమతాలకతీతంగా ప్రతిఒక్కరు కలసి ఉండాలని, దళితులను కులం పేరుతోనే కాకుండా, చిన్నచూపు చూస్తూ ఇబ్బందులకు గురి చేసిన కూడా చట్టపరమైన చర్యలు తప్పవని జిల్లా ఎస్సి,ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు దాసరి తిరుమలేష్ అన్నారు. మంగళవారం మండలంలోని పాటిమట్ల గ్రామంలో జరిగిన పౌరహక్కుల దినోత్సవ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. దళితులు కూడా అ కారణంగా తప్పుడు కేసులు ఎవ్వరు పెట్టవద్దని కోరారు. గ్రామంలో దళితుల ప్రధాన సమస్య 2011 జనాభా లెక్కలలో 236 ఉన్న జనాభా ను 36 గా చూపించడంతో గ్రామ అభివృద్ధికి హక్కుగా రావాల్సిన నిధులలో కోత పడుతుందని, సప్లన్ నిధులు వచ్చే పరిస్థితి లేదని జనాభా లెక్కలు జరిగితే జిల్లాలో మొదట పాటిమట్ల తోనే ప్రారంభం చేయాలని కోరారు. చాలా కాలంగా గ్రామంలోని ఎస్సి కుటుంబాలకు ఉండబడిన పట్టా భూముల కబ్జా సమస్యను రెవిన్యూ అధికారులు పట్టాదారు పాసు పుస్తకాల ఆధారంగా సర్వే చేయించి సరి చేయాలని చాలా కాలంగా ఎస్సిలు ఎదురుచూస్తున్నారని, ఎస్సి, ఎస్టీల సమస్యల పరిష్కారం కోసం నిజాయితీగా సంబంధిత అధికారుల దృష్టికి తీసుకవెళ్లి పరిష్కరించడం కోసం నిరంతరం కృషిచేస్తున్నానని, ప్రభుత్వం నుండి ఒక్క రూపాయి జీతం లేకుండా ఎస్సి ఎస్టీల కోసం పనిచేస్తున్నానని అన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ వెంటటేశ్వర్ రెడ్డి, గ్రామ సర్పంచ్ బండ రమ విజయ్ రెడ్డి, ఆర్ఐ సుమన్, సీడీపీఓ యామిని, వార్డెన్ రాజాలు బాయి, అధికారులు జోతమ్మ, నర్సింహా, గ్రామస్తులు కురిమెటి యాదయ్య, కురిమెటి సైదులు, సిరిపురం యాదయ్య, కురిమెటి సాయిలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ బ్యాంకుల్లో ఐదు రోజుల పని దినాలు అమలు చేయాలి



**కోదాడ, మేజర్ న్యూస్:** ప్రభుత్వ రంగ బ్యాంకుల్లో వారానికి ఐదు రోజుల పని దినాలను తక్షణమే అమలు చేయాలని కోరుతూ దేశవ్యాప్త నిరసనలో భాగంగా కోదాడలో అన్ని బ్యాంకుల యూనియన్లు మంగళవారం ఆందోళన నిర్వహించారు. స్థానిక స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ప్రధాన శాఖ ఎదుట వివిధ బ్యాంకుల ఉద్యోగులు, సిబ్బంది పెద్ద ఎత్తున నిరసన తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఐదు రోజుల పని దినాల డిమాండ్ ఎప్పటి నుంచో పెండింగ్‌లో ఉందని, కేంద్ర ప్రభుత్వం దీనిపై మొండి వైఖరి వీడాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా బ్యాంకుల్లో సిబ్బంది కొరత తీవ్రంగా ఉందని, దీనివల్ల ఉన్న ఉద్యోగులపై పని ఒత్తిడి విపరీతంగా పెరుగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఖాళీగా ఉన్న పోస్టులను వెంటనే భర్తీ చేసి, కొత్త నియామకాలు చేపట్టాలని వారు కేంద్రాన్ని కోరారు. ఈ నిరసన కార్యక్రమంలో మేనేజర్ శివ కుమార్, చీఫ్ మేనేజర్ వీరస్వామి, వెంకటరత్నం, ఉమా మహేష్, చిట్టిబాబు, రాము, నందన్ రెడ్డి, సౌజన్య, రమ్య, సాయి తదితరులు పాల్గొన్నారు.

## నట్టల నివారణ మందుల పంపిణీ



**గుండాల, మేజర్ న్యూస్:** పశు వైద్య , పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో గుండాల మండలలో సీతారాంపురం రామారం అంబాల గ్రామాలలో 6844 గొర్రెలకు,మేకలకు నట్టల మందు ఉచితంగా త్రాగిపించడం జరి గింది ఈ కార్యక్రమంకు ఆయ గ్రామ సర్పంచులు కాళీ పద్మ వెంకన్న మచ్చ నాగిరెడ్డి ఉప సర్పంచు మలేపాక నరేష్ (సీతారాంపురం)మల్లేష్. వి ఏ రాజు గోపాల మిత్రులు వంగూరి గోవింద్ పాలడుగు కిష్టయ్య సాయిని నరేష,గొర్ల కాపరులు పాల్గొన్నారు అని మండల పశు వైద్యాధికారి డాక్టర్ యాకుబ్ తెలిపారు.

## ఆదర్శ పాఠశాలలో షూ పంపిణీ

**గుండాల, మేజర్ న్యూస్:** గుండాల మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలోని విద్యార్థులకు నల్లగొండ - ఖమ్మం - వరంగల్ జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నషూ పంపిణీ చేయడం జరిగింది. తన కూతురి జన్మదినాన్ని పురస్క రించుకొని ఆలేరు నియోజకవర్గంలోని పలు గ్రామాల్లోని ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు షూ పంపిణీ చేయడం జరిగింది షూ పంపిణీ కార్యక్రమంలో పాల్గొని, విద్యార్థులు లక్ష్యసాధన కోసం సరైన క్రమ శిక్షణతో ,నిరంతర కృషితో, ఇష్టపడి చదివి ఉన్నత స్థాయి చేరాలని తెలియ జేశారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ జిరాము, ఎంఈఓ అగ్గి రాములు, ఉప సర్పంచ్ పందుల రమేష్, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ రజిత మరియు పాఠశాల ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వైకుంఠ ఏకాదశి వేడుకలు



**నార్కెట్ పల్లి, మేజర్ న్యూస్:** నార్కట్ పల్లి మండల కేంద్రంలోని శ్రీ వారిజాల వేణుగోపాలస్వామి దేవాలయంలో ఆలయ చైర్మన్ దోస పాటి ప్రసాద్, కారంపూడి వేణు,ఆధ్వర్యంలో ఏర్పాటుచేయడానికి భక్తులను అధికంగా పాల్గొని వైకుంఠ ఏకాదశి ఉత్తర ద్వార దర్శనంవేడుకలు విజయవంతం చేశారు. అనంతరంనకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య ప్రత్యేక పూజలు జరిపారు, అనంతరం భక్తులకు ప్రసాదాలు వితరణ చేశారు. తెల్లవారుజామునే స్వామివారికి విశేష అభిషేకాలు, అలంకరణ,నిర్వహించిన ఉత్తర ద్వార దర్శనం కల్పించారు. నార్కట్ పల్లి మండలం లోనిగ్రామ శివారులో నార్ల గుట్టపై వీచేసిన ఉన్న శ్రీ లక్ష్మీనరసింహస్వామి కళ్యాణం కనుల పండుగ బ్రహ్మశ్రీ ఉత్తర పెళ్లి నరసింహాచార్యులు ఆధ్వర్యంలో భక్తులకు ఆనంద దూళికలు మంగళ వారం నాడు నిర్వహించడం జరిగింది. నార్కట్ పల్లి మండలం మాంద్ర దేవాల యంలో స్వర్ణగిరి దేవాలయంలో బ్రహ్మశ్రీ ఉత్తర పెళ్లి మణికంఠచారుల ఆధ్వర్యంలో కల్యాణ మహెూత్సవం పనులవిందుగా జరిగింది. నెమ్మని శ్రీరామ భక్తాంజనేయ భజన మండలి వారు భజన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో కంచు చూజు ' సత్యనారాయణ, ఫన్న వెంకటేశం, బడుగు భద్రయ్య,గుట్ల లక్ష్మమ్మ,ఏళ్ల సత్యమ్మ,పాల్గొన్నారు.

## మత్స్యగిరి గుట్ట ఘాట్ రోడ్ మరమ్మత్తులు



**వలిగొండ, మేజర్ న్యూస్:** మండల పరిధిలోని అరూర్ మత్స్యగిరి గుట్ట కాలనీలో మంగళవారం కాలనీవాసులు ఎన్నికల సమయంలో ఘాట్ రోడ్ మరమ్మత్తులు గుట్ట పైకి చేయించాలని అడిగారు కొండపైకి ఘాట్ రోడ్డు వెంట చెట్లు మరియు రోడ్డుని మరమ్మతులు జెసిబి డోజర్ల ద్వారా యాదాద్రి భువనగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు వాకిటి అనంతరెడ్డి తన సొంత నిధులు తో పనులు ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి వాకటి పద్మ, గ్రామ సర్పంచ్ సుక్క ముత్యాలు,ఉపసర్పంచ్ గొడ్డేటి సత్యం,వార్డు సభ్యులు,గ్రామ శాఖ అధ్యక్షులు బుర్ర నరసింహ, నాయకులు బండారు నరసింహారెడ్డి,కొప్పుల బాలరాజ్,కొడితల్ల కర్ణాకర్, అనంత చారి,ఆవుల స్వామి,కసిర బోయిన నరసింహ,ఎర్ర వెంకన్న, అర్జున్, శంకరయ్య,వేలిమినేటి రమేష్,యాదగిరి,మనీ, నవీన్,కృష్ణ,సాయి, మహిళలు రాములమ్మ శోభ,కలమ్మ,లక్ష్మమ్మ, వరమ్మ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## వెయిట్ లిఫ్టింగ్ లో గోల్డ్ మెడల్



**చిలుకూరు, మేజర్ న్యూస్:** మండలానికి చెందిన యడవల్లి యశ్వంత్ గౌడ్ పంజాబ్ రాష్ట్రం చండీగర్ లో 26వ, తారీకు నుండి 30 వ, తారీకు వరకు జరిగిన నార్త్ ఈస్ట్ జోన్ ఇంటర్ యూనివర్సిటీ, ఛాంపియన్షిప్ 2025,- 26 పోటీలలో 282 కేజీల బరువు ఎత్తి మొదటి స్థానం గోల్డ్ మెడల్ సాధించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు, మిత్రులు అభినందనలు తెలియజేశారు.

## టెండర్లు స్వీకరణ

**శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి కళాశాల, భువనగిరి లో ప్రాంగణ సుందరీకరణ, కూలిన కాంపౌండ్ వాల్, ఒక చిన్న గది, ఆఫీస్ ఫర్నీచర్ , ఎయిర్ కండిషనర్ లు తదితర పనులను చేయుటకు టెండర్లు స్వీకరిస్తున్నారు. ఇతర వివరాలకు కళాశాలలో సంప్రదించ గలరని గౌరవ కార్యదర్శి డా.టి.ఎస్. వంశ తిలక్ ఒక ప్రకటనలో తెలిపారు.**

# నిరంతరాయంగా యాసంగి పంటకు నీళ్ళివ్వాలి

**తుంగతుర్తి, మేజర్ న్యూస్ః** యాసంగి పంటకు రైతాంగానికి ద్వారా వారబంది పద్ధతి కాకుండా ఒక నెల రోజులు నిరంతరాయంగా నీళ్లు విడుదల చేయాలని బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు తాడికొండ సీతయ్య అన్నారు. మంగళ వారం మండల కేంద్రంలోని బి ఆర్ ఎస్ పార్టీ కార్యాలయంలో మాట్లాడుతూ చివరి ఆయకట్టు వరకు నిరందాలి అంటే వెంటనే అధికారులతో స్థానిక ఎం.ఎల్.ఎసామేల్ మాట్లాడి నిరంతరం నీళ్ళిచ్చి పంటలు పండే విధంగా చెర్యల ు చేపట్టాలి, మొదటి రోజునుండేవారబంది పద్ధతి లో విడుదల చేస్తే చివరి కాల్వ దాకా నీరు వెళ్ళదని. ఎంతో మంది రైతాంగం ఎలాంటి ఆధారం లేకుండా పూర్తిగా కాల్వ మీద ఆధారపడే పంట పొలాలు సేద్యం చేశారని. వారాందరిపంట కాపాడబడాలి అంటే ఒక నెల రోజులైనా నిరంతరం నీళ్లు విడు దల చేసిన తరువాత వారబంది ఇస్తే పంటలు ఎండిపోకుండా చేతికో స్తా



యని అన్నారు. అలాచేయని యెడల పంటలు చివరిదశలో ఎండి పోయే ప్రమా దం ఉంటదని అన్నారు ఈ సమావేశం లో మాజీ సర్పంచ్ లు కొండ గడుపుల నాగయ్య. గుగులోతు వీరోజీ నాయకులు గోపగాని వెంకన్న.అఖిల్ పాల్గొన్నారు.

## నూతన సంవత్సర వేడుకలు ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలి



తుంగతుర్తి మేజర్ న్యూస్ః.నూతన సంవత్సర వేడుకలను ప్రశాంత వాతావం ణంలో జరుపుకోవాలని తుంగతుర్తి ఎస్సై క్రాంతి కుమార్ అన్నారు. మంగళవారం విలేకరుల సమావేశంలోమాట్లాడుతూ, వాహన తనిఖీలు ముమ్మురంగా నిర్వహిస్తా మన్నారు. తాగి వాహనాలు నడిపితే, రష్ డ్రైవ్ చేస్తే పదివేల రూపాయలు జరిమానా విధించడం జరుగుతుందన్నారు. యువత, ప్రజాప్రతినిధులు పోలీసులు తీసుకునే చర్యలకు సహకరించాలన్నారు. పోలీ సుల తనిఖీలు జరిపేటప్పుడు ఎలాంటి మినహాయింపులు ఉండవని పేర్కొ న్నారు. ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలన్నారు. చట్టం ముందు అందరూ సమానమే అని తెలిపారు. మైనర్ పిల్లలకు వాహనాలు ఇస్తే తల్లిదం డ్రులపై చట్టరీత్యా చర్యలు తీసుకుంటామన్నారు. ఎలాంటి ప్రాన్ నష్టం జరగ కుం డా పోలీసులకు ప్రతి ఒక్కరు సహకరించాలన్నారు. మద్యం సేవించి వాహ నాలు నడపకుండా, ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ నూతన సంవత్సర వేడుకల ను సురక్షితంగా, ప్రశాంతమైన వాతావరణంలో జరుపుకోవాలని సూచించారు.

## గ్రామాభివృద్ధికి సహకరించాలి



రామన్నపేట, మేజర్ న్యూస్:గ్రామ పౌరులు,యువత,అన్ని వర్గాల వారు గ్రామ అభివృద్ధికి సహకరించాలని పల్లివాడసర్పంచ్ కంభంపాటి శ్రీనివాసులు కోరారు. మంగళవారం నాడు గ్రామపంచాయతీ కార్యాల యంలో వ్యాపా రులు, వార్డు సభ్యులతో కలిసి సమావేశం ఏర్పాటు చేశారు. నిషేధిత గుట్కాలు, సిగరెట్లు,మత్తు పానీయాలు అమ్మి యువతను అనారోగ్యం పాలు చేయొద్దని వ్యాపారులను కోరారు, వ్యవసాయ పొలాలు దున్నే ట్రాక్టర్లు ఫుల్ వీల్స్ తో రోడ్డుపై వెళ్లి రోడ్డు చెడిపోవడానికి కారణమైతే కఠిన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. చికెన్ సెంటర్ లో యజమానులు వ్యర్థాలను డంపింగ్ యార్డులో పడవేయాలని సూచించారు. అందరూ గ్రామం కోసం గ్రామ అభివృద్ధి కోసం సహకరించాలని తెలిపారు.

## స్వర్ణ గిరి వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్న మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు



**భువనగిరి ప్రతినిధి, మేజర్ న్యూస్ః** వైకుంఠ ఏకాదశి మహోత్సవాల సందర్భంగా మంగళవారం తెలంగాణ రాష్ట్ర ఐటీ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు కుటుంబ సమేతంగా స్వర్ణ గిరి శ్రీ వెంకటేశ్వర స్వామిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు ఆలయ అర్చకులు మంత్రికి పూర్ణకుంభంతో స్వాగతం పలికి స్వామివారి లడ్డు ప్రసాదాలు అందజేశారు

## మైనర్ పిల్లలకు వాహనాలు ఇవ్వరాదు



**కొండమల్లేపల్లి,మేజర్ న్యూస్:** నల్గొండ జిల్లా కొండమల్లేపల్లి పట్టణ కేంద్రంలో నాగార్జునసాగర్ హైదరాబాద్ ప్రధాన రహదారిపై కొండమల్లేపల్లి పోలీస్ సబ్ ఇన్స్పెక్టర్ అజ్మీరా రమేష్ తన బృందంతో కలిసి మంగళవారం సాయంత్రం డ్రంక్ అండ్ డ్రైవ్ చేపట్టారు. ఈ సందర్భంగా ఎస్సై అజ్మీర రమేష్ మాట్లా డుతూ రోడ్డుపై వాహనాలను తాగి నడపరాదని అంతేకాకుండా లైసెన్స్ లేనటు వంటి మైనర్ పిల్లలకు తల్లిదండ్రులు బైకులు కానీ, కార్ కానీ ఇవ్వరాదని సూ చిం చారు. బైకు నడిపేటటువంటి వారు తప్పక హెల్మెట్ ధరించాలని, వాప ానం నడిపేటప్పుడు వెంట సరైన పత్రాలు, డ్రైవింగ్ లైసెన్స్ తమ దగ్గర ఉంచు కోవాలని సూచించారు. మద్యం సేవించి వాహనాలు నడిపినటువంటి వారిపై చాలానాలు, కేసులు నమోదు చేయడం జరిగిందని అన్నారు.ఈ తనిఖీలలో కానిస్టేబుల్స్ హేము నాయక్ ,భాస్కర్, వెంకటకృష్ణ లక్ష్మణ్, పాల్గొన్నారు.

## ఘనంగా వెంకటేశ్వరుని ఉత్తర ద్వార దర్శనం



**కొండమల్లేపల్లి, మేజర్ న్యూస్ :**వైకుంఠ ఏకాదశి పర్వదినం సందర్భంగా కొండమల్లేపల్లి మండల కేంద్రంలో మంగళవారం మల్లెలగట్టుపై గల వెంకటేశ్వర స్వామి ఆలయంలో భక్తులు అధిక సంఖ్యలో స్వామివారి ఉత్తర ద్వార దర్శనం చేసుకున్నరు. ఆలయంలో అర్చకులు ప్రత్యేక పూజ కార్యక్రమాలను నిర్వహించారు. వైకుంఠ ఏకాదశి పర్వదినం సందర్భంగా ఆలయానికి భక్తులు అధిక సంఖ్యలు వచ్చి స్వామివారి దర్శనం చేసుకున్నారు. అంతేకాకుండా మండల కేంద్రంలోని చౌరస్తాలో గల శ్రీ సీతారామాంజనేయ చంద్రమౌళీశ్వర అయ్యప్ప స్వామి దేవాలయ సముదాయంలో సైతం వైకుంఠ ఏకాదశి సందర్భంగా ప్రత్యేక పూజా కార్యక్రమాలు చేపట్టారు. భక్తులు ఆలయంలో దైవ దర్శనం చేసుకొని అనంతరం తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఆలయాలకు భక్తుల అధిక సంఖ్యలో రావడంతో ఆలయాలు కళకళలాడాయి.

## స్వర్ణగిరి వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్న ఎంపీ చామల



**భువనగిరి ప్రతినిధి, మేజర్ న్యూస్ః**వైకుంఠ ఏకాదశి మహోత్సవాల సందర్భంగా మంగళవారం భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి కుటుంబ సమేతంగా స్వర్ణగిరి వెంకటేశ్వర స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారి తీర్థప్రసాదాలు స్వీకరించారు

## వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్న బీర్ల



**రాజపేట, మేజర్ న్యూస్:** రాజపేట మండలం పాముకుంట గ్రామ శివారులో రాష్ట్రంలోనే స్వయంభుగా మొదటి ఉత్తర ద్వారంగా వెలసిన పండ్రె%శీ%డు పడగల శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో మంగళవారం, వైకుంఠ ఏకాదశి వేడుకలు వైభవంగా జరిగాయి. ఈ పర్వదిన కార్యక్రమంలో ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య పాల్గొని స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అంతకుముందు అర్చకులు తిరునహరి నరేష్ బృందం ఆధ్వ ర్యంలో, ఎమ్మెల్యేకు ఆలయ మర్యాదలతో ఘన స్వాగతం పలికారు. తెల్లవారు జాము నుంచి భక్తులు భక్తులు పెద్ద సంఖ్యలో చేరుకొని ఉత్తర ద్వారంలో కొలువుదీరిన మలయప్ప స్వామిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ కిసాన్ సేల్ రాష్ట్ర కార్యదర్శి బుడిగే పెంటయ్య గౌడ్, సర్పంచ్ లు రంగా నరేష్ గౌడ్,రాంజీ నాయక్, ఉప్పరి నరేష్, బాలరాజ్ రెడ్డి మరియు భక్తులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవు



**నాగారం,మేజర్ న్యూస్:** నాగారం పోలీస్ స్టేషన్ పరిధిలోని ప్రజలు న్యూ ఇయర్ వేడుకల సందర్భంగా నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవని నాగారం ఎస్ఐ . చిరంజీవి అని అన్నారు.జిల్లా ఎస్పీ నర్సింహ,డిఎస్పి ప్రసన్న కుమార్, ఆదేశాల మేరకు మంగళ వారం నాగారం పోలీస్ స్టేషన్ కార్యాలయం లో పాత్రికేయ సమావేశంలో మాట్లాడుతూ మండల ప్రజలు న్యూ ఇయర్ వేడుకలను ప్రశాంతంగా, బాధ్యతాయుతంగా నిర్వహించాలని సూచించారు. చట్ట విరుద్ధ కార్యకలాపాలకు పాల్పడి సామాన్య ప్రజలకు ఇబ్బం దులు కలిగిస్తే చట్టపరంగా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వేడుకల ను కుటుంబ సమేతంగా ఇళ్లలోనే ఆనందంగా జరుపుకోవాలని సూచించారు. మద్యం సేవిం చి వాహనాలు నడపడం, ట్రిపుల్ రైడింగ్, రాష్ డ్రైవింగ్,రాంగ్ రూట్ డ్రైవింగ్, దాడులు,బెదిరింపులు, రోడ్లపై వెళ్తున్న వారిని ఇబ్బందులకు గురిచేయడం వంటి చర్యలపై ప్రత్యేక నిఘా ఉంటుందని తెలిపారు.ఇలాంటి ఘటనలు చోటుచేసుకుంటే వెంటనే చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. మండల ప్రజ లు అందరూ శాంతియుత వాతావరణంలో న్యూ ఇయర్ వేడుకలు నిర్వహించాలని ఎస్ఐ సూచించారు.

## నేడు ఐటిఐ కళాశాల భవనానికి శంకుస్థాపన



**అడ్డగూడూర్, మేజర్ న్యూస్ః** యాదాద్రి భువనగిరి జిల్లా అడ్డగూడూరు మండల కేంద్రంలో ఐటిఐ మరియు ఏటిసి కళాశాల భవన నిర్మాణానికి స్థానిక ఎమ్మెల్యే మందుల సామిల్ స్థల పరిశీలన చేశారు ఈ నెల 31న కళాశాల భవనానికి శంకుస్థాపన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మంత్రి వివేక్ వెంకటస్వామి హాజరవుతారని వెల్లడించారు మహిళా శక్తి భవనానికి కూడా నిధులు మంజూరు చేస్తానని తెలి పారు ఈ ఈ కార్యక్రమంలో తహసిల్దార్ శేషగిరిరావు, ఎంపీడీవో శంకరయ్య, ఐటిఐ ప్రిన్సిపల్ హరికృష్ణ, టీజీ ఐటిసి డిప్యూటీ జనరల్ మేనేజర్ భవాని, ప్రాజెక్టు ఇంజనీర్స్ అప్పారావు, లక్ష్మి కాంత్, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు నిమ్మనగొట్టి జోజి, మోత్కూర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ లింగాల నర్సిరెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు బాలె%శీ%ల విద్యాసాగర్, చిత్తలూరి సోమన్న, పిసిసి రాష్ట్ర నాయకులు ఇటికాల చిరంజీవి, బాలెంల సైదులు, కడారి రమేష్, గూడెపు పాండు, వివిధ గ్రామాల సర్పంచులు, ఉప సర్పంచులు, వార్డ్ మెంబర్స్, మాజీ పిఎసిఎస్ చైర్మన్ కొప్పుల నిరంజన్ రెడ్డి, మాజీ వైస్ చైర్మన్ చెడే చంద్రయ్య కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సై సురేష్ రెడ్డిని తక్షణమే సస్పెండ్ చేయాలి

**మునగాల, మేజర్ న్యూస్:** మునగాలమండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో గత తొమ్మిది రోజులుగా జరుగుతున్న రిలే నిరాహార దీక్షలకు మాదిగ మహిళా సంఘం మండలఇంచార్జీ వెంపటి ప్రమీల, షేక్ లతీబీ, రాణి దీక్షను మంగళవారం సందర్శించి సంఘీభావం తెలిపారు. అనంతరం మాదిగ మహిళాసంఘ నాయకురాలు వెంపటి ప్రమీల మాదిగ మాట్లాడుతూ, ఎమ్మార్పి ఎస్ వ్యవస్థపాక అధ్యక్షులు గౌరవ పద్మశ్రీ. మందకృష్ణ మాదిగ నాయకత్వంలో జరుగుతున్న రిలే నిరాహార దీక్షలకు మాదిగ మహిళా కమిటీ తరుపున సంపూర్ణ మద్దతు వుంటుంది కర్ల రాజేష్ లాకప్ డెత్ ఘటనలో ప్రధాన కారకుడు చిలుకూరు ఎస్సై సురేష్ రెడ్డినే అన్నారు.అయితే ప్రధాన కారకుడుగా ఉన్న చిలుకూరు ఎస్సై సురేష్ రెడ్డిని సస్పెండ్ చేయకుండా కేవలం కోదాడ రూరల్ సిఐ ప్రతాప లింగం ని సస్పెండ్ చేయడం దారుణమైన చర్యను అన్నారు.కుల వివక్షతను పోలీసు ఉన్నతాధికారులు పాటిస్తున్నారని అన్నారు.చిలుకూరు ఎస్సై రెడ్డి సామాజిక వర్గానికి చెందినవారు కావడం వల్లే సస్పెండ్ చేయడం లేదు అనిఅన్నారు.తక్షణమే ఎస్ఐ సురేష్ రెడ్డిని సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు ఈకార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్రఉపాధ్యక్షులు బోడ సునీల్ మాదిగ, ఎం.ఎస్.పి. రాష్ట్ర నాయకులు యాత్ర వీరాస్వామి మాదిగ, ఎం.ఎస్.పి.జిల్లా



ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి అంజయ్యమాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లాప్రధాన కార్యదర్శి పాతకోట్ల నాగరాజు మాదిగ, ఎంఎస్పి మునగాల మండల అధ్యక్షులు లంజపల్లి శ్రీను మాదిగ, విహెచ్పిఎస్ నడిగూడెం మండల అధ్యక్షులు నూక పంగు గురువయ్య మాదిగ, ఎమ్మార్పీఎస్ మాజీ మండల నాయకులు ఎల్ శ్రీను,లింగరాజు, బాలాజీ, తదితరులు పాల్గొన్నారు

## సర్పంచ్‌కు ఘన సన్మానం



నేరడుగొమ్ము,మేజర్ న్యూస్: నలగొండ జిల్లాలో నూతనంగా గ్రామపంచాయతీ ఎన్నికల్లో సర్పంచులుగా, ఉపసర్పంచ్లుగా,వార్డ్ మెంబెర్ లుగా,గెలుపొందిన వారికి నల్గొండ జిల్లా తెలంగాణ రాష్ట్ర కుమ్మర సంఘం కార్యవర్గ ఆధ్వర్యంలో ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు. నేరడుగొమ్ము మండల కేంద్రానికి చెందిన కుమ్మర సంఘం అధ్యక్షుడు ఎలిజర్ల శ్రీను నూతన ఉప సర్పంచ్ గా ఎన్నికైనందున రాష్ట్ర కుమ్మర సంఘం అధ్యక్షులు, ఉపాధ్యక్షులు,ఇంచార్జ్ లు ఘనంగా సన్మానించారు.ఈ యొక్క కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు నడికుడ జయంతి రావు,రాష్ట్ర ఉపాధ్యక్షులు ఏడుకొండల వెంకటేశ్వర్లు, దేవరకొండ ఇంచార్జ్ తోటపల్లి కిరణ్,బొడ్డుపల్లి బాలకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## అనారోగ్య బాధితుడికి ఆర్థిక సహాయం



**మునుగోడు,మేజర్ న్యూస్:** మండలంలోని కోతులారం గ్రామానికి చెందిన బత్తుల మల్లయ్య చాలా కాలంగా తీవ్ర అనారోగ్య సమస్యతో బాధపడుతున్నాడు. విషయం తెలుసుకున్న కొంపెల్లి గ్రామ ఉప సర్పంచ్ వెదిరే విజయేందర్ రెడ్డి మంగళవారం బత్తుల మల్లయ్యను పరామర్శించి తన వంతుగా 5000 రూపాయల ఆర్థిక సాయం అందించి మానవత్వాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా ఆర్థిక సహాయం చేసిన ఉప సర్పంచ్ వెదిరే విజేందర్ రెడ్డికి కుటుంబ సభ్యులు ఆయనకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు వట్టికోటి శేఖర్, గ్రామ సర్పంచ్ జాల జంగయ్య,కర్నాటి వెంకటేష్, ఏర్పుల అంజయ్య, బోయపర్తి ప్రసాద్, సంకు శంకర్, బోయపర్తి నరేష్, జీడిమెట్ల దశరథ తదితరులు పాల్గొన్నారు.

## కళ్యాణ లక్ష్మి,షాది ముబారక్ చెక్కులు పంపిణీ




**నేరడుగొమ్ము,మేజర్ న్యూస్:** దేవరకొండ పట్టణంలోని సాయి శివ గార్డెన్ లో కళ్యాణ లక్ష్మి,షాది ముబారక్ చెక్కులను నియోజక వర్గంలోని నేరడుగొమ్ము మండలంలోని పలు గ్రామాలకు చెందిన లబ్దిదారులకు దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ పంపిణీ చేశారు..ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఒకవైపు ఆర్థికంగా వొడిదుడుకులను ఎదుర్కొంటూనే రాష్ట్ర అభివృద్ధి,ప్రజా సంక్షేమ కార్యక్రమాలను ముందుకు తీసుకువెళుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో నేరడుగొమ్ము మండల పార్టీ అధ్యక్షుడు లోకసాని కృష్ణయ్య,కాచరాజుపల్లి సర్పంచ్ రామావత్ బాబురాం,ప్రజా ప్రతినిధులు,వివిధ అనుబంధ సంఘాల నాయకులు,మాజీ జడ్పీటీసీలు,మాజీ ఎంపీపీలు, సర్పంచులు, యువజన కాంగ్రెస్ నాయకులు,అధికారులు పాల్గొన్నారు.

## ఘనంగా వైకుంఠ ఏకాదశి కళ్యాణ మహోత్సవ వేడుకలు



**మునుగోడు,మేజర్ న్యూస్:** మండలములోని కోతులారం గ్రామంలో 800 సంవత్సరాల చరిత్ర కలిగిన శ్రీ చెన్నకేశవ స్వామి ఆలయంలో వైకుంఠ ఏకాదశి వేడుకలనుఘనంగానిర్వహించారు. మంగళవారం వైకుంఠ ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని స్వామి ఉత్తర ద్వారా దర్శనం కోసం భక్తులు అధిక సంఖ్యలో హాజరై మొక్కలను తీర్చుకున్నారు. కోతులారం గ్రామంతో పాటు చుట్టు పక్క ల ఉన్న వివిధ గ్రామాల నుంచి వచ్చిన భక్తులు ఉత్తర ద్వారం గుండా స్వామి వారిని దర్శించుకొని, అనంతరం కళ్యాణ మహోత్సవాన్ని వీక్షించారు. అనంతరం నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో వందలాది మంది భక్తులు పాల్గొని స్వామివారి కృపకు పాత్రులయ్యారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు వట్టికోటి శేఖర్, గ్రామ సర్పంచ్ జాల జంగయ్య, యువజన కాంగ్రెస్ నల్గొండ జిల్లా అధ్యక్షుడు మేకల ప్రమోద్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు భీమనపల్లి సైదులు, మండల అభివృద్ధి అధికారి గంగుల యుగంధర్ రెడ్డి, కొంపెల్లి ఉపసర్పంచ్ వెదిరే విజయేందర్ రెడ్డి, నారాయణపురం సర్పంచ్ ఉప్పల లింగస్వామి, బోయపర్తి ప్రసాద్,జాల మణి, సంకు శంకర్, బోయపర్తి నరేష్, మునుగోటి సాయి, జంగం ఎల్లేష్, జాల బచ్చి ప్రసాద్,కట్టకుంట్ల నరేష్ పాల్గొన్నారు.

## డబల్ రోడ్డు పనులు వెంటనే పూర్తి చేయాలి



**ఆత్మకూర్ (ఎం),మేజర్ న్యూస్:** మండల కేంద్రంలోని మెయిన్ రోడ్డు నుండి హై స్కూల్ వరకు వున్నడబుల్ రోడ్ వెడల్పు పనులను త్వరగా పూర్తి చేయాలని అధికారులకు తెలిపారు. రోడ్డు గుంతలు గుంతలుగా ఉండటం వల్ల గ్రామప్రజలు, ప్రయాణికులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు పంచాయతీరాజ్ డీఈ మంగులాల్ , ఏఈ సుధాకర్ పిలిపించి సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లారని ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రోడ్డు కు ఇరువైపుల వున్న మట్టి కుప్పలను చదును చేసి కరెంట్ స్థంబాలను పక్కకు జరపాలని కోరుతూ.. అదేవిదంగా రోడ్డు వెడల్పు తక్కువగా వుండటం వలన ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్నందున వెంటనే రోడ్డు పనులు మొదలుపెట్టాలని కోరారు.. అదే విధం గా మార్కెట్ యార్డ్ నుండి కామునిగూడెం వరకు మట్టిరోడ్డు గుంతలు పూడ్చి రోడ్డుకి ఇరువైపులా ఉన్నటువంటి జంగల్ కటింగ్ చేయవలసిందిగా సర్పంచ్ అధికారులనుకోరారు కాముని గూడెం మాద సత్తయ్య ఇంటి నుండి స్కూల్ వరకు రోడ్డుకు ఇరువైపులా జంగల్ కటింగ్ మరియు రోడ్డు ఫార్మేషన్ చేసి సీసీ రోడ్డు ఏర్పాటు చేస్తామని సర్పంచ్ బిసు ధనలక్ష్మి చందర్ గౌడ్ అనారు ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ మజ్జిగ నరేష్, బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు బీసు చందర్ గౌడ్, బిజెపి మండల అధ్యక్షులు గజరాజు కాశీనాథ్, 4 వ వార్డు మెంబర్ గడ్డం సతీష్ గౌడ్, బిఆర్ఎస్ నాయకులు ఎండి అజీమ్ , ఎండి అహ్మద్ , పంజాల రాజు తదితరులు పాల్గొన్నారు.

## నూతన సంవత్సర వేడుకలు ప్రశాంతంగా జరుపుకోవాలి



**గరిడేపల్లి, మేజర్ న్యూస్:** నూతన సంవత్సర వేడుకల సందర్భంగా గరిడేపల్లి మండల వ్యాప్తంగా గరిడేపల్లి పోలీస్ శాఖ ఆధ్వర్యంలో డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు, వాహన తనిఖీలు ముమ్మరంగా నిర్వహించబడతాయి.ఈ తనిఖీల సమయంలో ఎటువంటి మాటలు చెప్పినా ఎలాంటి మినహాయింపులు ఉండవ న్నారు. అలాగే ప్రజాప్రతినిధులు, రాజకీయ నాయక ులు కూడా నూదతన సంవ త్సర వేడుకలలో ఎలాంటి ప్రమాదాలు, ప్రాణ నష్టం జరగకుండా పోలీసులు తీసుకునే చర్యలకు సహకరించాలన్నారు. కావున ప్రజ లందరూ పోలీస్ శాఖకు సహకరించి,మద్యం సేవించి వాహనం నడపకుండా ,ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ, నూతన సంవ త్సర వేడుకలను సురక్షితంగా, ప్రశాంతంగా, ఆనందం గా జరుపుకోవాలని కోరుకుంటున్నామన్నారు.

## మైనర్లకు వాహనాలు ఇస్తే తల్లిదండ్రులపై కేసులు



చింతపల్లి, మేజర్ న్యూస్: మైనర్లకు వాహ నాలు ఇస్తే విద్యార్థులతో పాటు తల్లిదండ్రులపై కేసు నమోదు చేసి కఠిన చర్యలు తీసు కుంటామని చింతపల్లి ఎస్ఐ ముత్యాల. రామ్మూర్తి అన్నారు. చింతపల్లిలో మైనర్ విద్యార్థులు వాహనాలు నడుపుతున్నారని సమా చారంతో పోలీసులుతనిఖీలు చేప ట్టారు. నిబం ధన ఉల్లంఘించిన 11 ద్విచక్ర వాహనాలను పట్టుకొని సీజ్ చేసినట్లు ఎస్సై. ముత్యాల. రామ మూర్తి తెలిపారు. చింతపల్లిలో 6 ,మాల్ లో 5 వాహనాలు స్వాధీనం చేసుకున్నారు. వాహనాల నడుపుతున్న విద్యార్థులకు, తండ్రులకు కౌన్సిలింగ్ ఇచ్చారు.

## విద్యార్థి పోరాటాల వేగుచుక్క ఎస్.ఎఫ్.ఐ



**ఆలేరు, మేజర్ న్యూస్:** ఎస్.ఎఫ్.ఐ 56వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఆలేరు పట్టణ కేంద్రంలోని ఎస్.ఆర్ జూనియర్ కళాశాలలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ముందుగా మహనీయుడు భగత్ సింగ్ చిత్రపటానికి ఎస్.ఎఫ్.ఐ మండల ఉపాధ్యక్షులు మద్దెల సాయి గణేష్ పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఎస్.ఎఫ్.ఐ జెండాను మండల కార్యదర్శి కాసుల నరేష్ ఎగురవేశారు.ఈ సందర్భంగా నరేష్ మాట్లాడుతూ ఎస్.ఎఫ్.ఐ అంటే విద్యార్థి పోరాటాల వేగుచుక్క అని, స్వాతంత్ర్యం ,ప్రజాస్వామ్యం, సోషలిజం అనే లక్ష్యాలతో గత 56 సంవత్సరాలుగా విద్యార్థుల సమస్యలపై నిరంతర పోరాటాలు చేస్తూ దేశవ్యాప్తంగా ప్రత్యేక గుర్తింపు పొందిందన్నారు.ప్రత్యేకంగా సెంట్రల్ యూనివర్సిటీల్లో విద్యార్థి సంఘం ఎన్నికల్లో ఎస్.ఎఫ్.ఐ ఘనవిజయాలు సాధిస్తూ ముందంజలో ఉందని,అనేక మంది ప్రముఖ రాజకీయ నాయకుల పుట్టినిల్లు ఎస్.ఎఫ్.ఐ అని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎస్.ఎఫ్.ఐ మండల నాయకులు మామిడాల సంపత్,కుమార్,రాజేష్, విక్రమ్, రాజు,వెంకటేష్,రామ్ చరణ్ తో పాటు కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

**మిర్యాలగూడ, మేజర్ న్యూస్:** మత్స్యకారులకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మత్స్యశాఖ ఆధ్వర్యంలో ఉచితంగా పంపిణీ చేసిన చేప పిల్లలను మంగళవారం మాడ్గులపల్లి మండలంలోని కుక్కడం, తోపుచర్ల, బొమ్మకల్లు, గ్రామాలలోని చెరువులలో స్థానిక ప్రజాప్రతినిధుల సహకారంతో వదలడం జరిగిందని మత్స్యశాఖ అధికారులు కిషోర్, ప్రియాంక, అలీ లు తెలిపారు. కుక్కడం గ్రామంలోని ఊర చెరువులో 93000 తోపుచర్ల గ్రామంలోని చిన్న చెరువులో 40,500, పెద్ద చెరువులో52,500 ,బొమ్మకల్లు గ్రామంలోని చెరువులో93000, కట్ల,రవ్వ,మిగ్రల, రకం చేప పిల్లలను చెరువులో పోయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో కుక్కడం తోపుచర్ల బొమ్మకల్లు గ్రామపంచాయతీ సర్పంచులు ఊరప్రసన్నరాబర్ట్, నన్నేబోయిన పార్వతమ్మ రమేష్, బొమ్మ కంటి కల్పన కిరణ్, గ్రామ పంచాయతీ కార్యదర్శులు మహమ్మద్ షాకిరబేగం, పూసపాటి నరేష్ , దేవరకొండ రాధ, ఉపసర్పంచులు షేక్ మస్తాన్ అలీ, వల్లెపు నరేష్, పెరుమాళ్ళ రజితమోహన్, మాజీ మండల పరిషత్ కో ఆప్షన్ సభ్యుడు షేక్ మౌలాలి, మాజీ ఎంపీటీసీలు పుట్ట పద్మకృష్ణ



య్య, కత్తి కనకా రెడ్డి,వార్డు సభ్యులు ఆవుల యమునా ,వెంకన్న, గుడుగుంట్ల మహేందర్, బొంగర్ల వేణు, మురుసు సతీష్ గున్ రెడ్డి రమణారెడ్డి, వల్లపుదాసు సందీప్, ప్రభాకర్, రమేష్ లతో పాటు ఎరెడ్ల శ్రీనివాస్ రెడ్డి, వడ్డే శ్రీనివాస్ రెడ్డి, సతీష్ చారి,వేముల బక్కయ్య, వల్లెపు వీరన్న, సామ రాజు, వల్లపు దాసు సోమయ్య, వెంకన్న, జనార్ధన్ ,అశోక్, బైరెడ్డి సైదిరెడ్డి, బొమ్మపాలెం ఎల్లయ్య-సతీష్, నాగిళ్ల సైదులు కొండేటి సతీష్ దర్శనం అఖిల్, పుట్ట కార్తీక్,పాల్గొన్నారు.

## ఏబీవీపీ మహాసభల పోస్టర్ ఆవిష్కరణ




**చిట్యాల,మేజర్ న్యూస్:** అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ చిట్యాల శాఖ ఆధ్వర్యంలో జనవరి నెల 3,4 ,5 వ తేదీన శంషాబాద్ లో జరిగే రాష్ట్ర మహాసభల వాల్ పోస్టర్ ను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో మహాత్మా గాంధీ యూనివర్సిటీ ఉపాధ్యక్షుడు కొంపల్లి సూర్య మాట్లాడుతూ 44వ రాష్ట్ర మహాసభలను విజయవంతం చెయ్యాలని కోరారు. కార్యక్రమంలో పట్టణ కార్యదర్శి వం గూరి గణేష్, పనింద్ర , మంజునాథ్, సందీప్,ముజాయుద్దీన్ , అరవింద్ పాల్గొన్నారు.

## రోడ్డు భద్రత నియమాలు పాటించాలి



**మిర్యాలగూడ, మేజర్ న్యూస్:** ప్రతి ఒక్క వాహనదారుడు రోడ్డు భద్రత నియమాలను పాటించి ప్రమాదాలను నివారించాలని మాడ్గులపల్లి ఎస్ఐ కృష్ణయ్య తెలిపారు. మంగళవారం మండల కేంద్రంలో ఆటో డ్రైవర్లకు రోడ్డు భద్రత నియమాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగాఆయన మాట్లాడుతూ రోడ్డుపై వాహనాలను తాగి నడపరాదని, లైసెన్స్ లేనటువంటి మైనర్ పిల్లలకు తల్లిదండ్రులు బైకులు కానీ, కార్లనుఇవ్వరాదని సూచించారు. బైకు నడిపేటటువంటి వ్యక్తులు తప్పక హెల్మెట్ ధరించాలని, వాహనం నడిపేటప్పుడు సరైన పత్రాలు, డ్రైవింగ్ లైసెన్స్ తమ దగ్గర ఉంచుకోవాలని సూచించారు. మద్యం సేవించి వాహనాలు నడిపినటువంటి వారిపై చాలానావేసి, కేసులు నమోదు చేయడం జరుగుతుందని హెచ్చరించారు. నూతన సంవత్సర వేడుకలలో భాగంగా మండల పరిధిలో తాగి వాహనాలు నడిపిన వారిపై కఠినమైన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ తెలిపారు.

## ఎంపిడివోను కలిసిన సర్పంచ్..



**నూతనకల్,మేజర్ న్యూస్:** మండల పరిధిలోని తాళ్ల సింగారం గ్రామానికి చెందిన నూతన సర్పంచ్ జటంగి నాగలక్ష్మి గణేష్ యాదవ్ మండల అభివృద్ధి అధికారిని సునీత ను మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మంగళవారం మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి, శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామ అభివృద్ధికి కావలసిన సహాయ సహకారాలను అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ శశికళ,పంచాయతీ కార్యదర్శి సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## భూక్య సోమిలికి నివాళులు



**గరిడేపల్లి, మేజర్ న్యూస్:** సీత్లాతండ గ్రామం సోమ్లా తండ కు చెందిన భూక్య సోమిలి మృతదేహానికి బిఆర్ఎస్ నాయకులు నివాళులర్పించారు. కార్యక్రమంలో గరిడేపల్లి మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు గుగులోతు కృష్ణా నాయక్ గరిడేపల్లి మండల మాజీ వైస్ ఎంపీపీ గుత్తికొండ ప్రమీల వెంకటరమణారెడ్డి కల్మలచెరువు సర్పంచ్ బచ్చలకూరి శ్రీను వార్డ్ నెంబర్ ఆరె వెంకట్ రెడ్డి మాజీ సర్పంచ్ గుగులోతు జమ్మ్యా మక్కా నాయక్ గుగులోతు బాబు నాయక్ ఉమ్మడి కృష్ణారెడ్డి కోళ్ల కనకాల్ రెడ్డి బేడదల రంగారెడ్డి నట్టే సత్యనారాయణ బండ్ల వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## గడపగడపకు భద్రాద్రి రామయ్య తలంబ్రాలు



**చిలుకూరు, మేజర్ న్యూస్:** మండలంలోని చిలుకూరు కాలువ ఒడ్డు అభయాంజనేయ స్వామి దేవాలయం నందు కరపత్రం, ఒడ్లు పంపిణీ కార్యక్రమం చేపట్టారు. భద్రాద్రి సీతారాముల కళ్యాణం తలంబ్రాలను భక్తులకుఅందజేసేందుకు చిలుకూరులో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. నైనేని రోజా భవాని నేతృత్వంలో కరపత్రాలను పంపిణీ చేశారు. సర్పంచ్ కొల్లు పుల్లమ్మ నాగయ్యలకు పలువురు భక్తులకు కళ్యాణపు వడ్లను ప్రతి గడపగడపకు రామయ్య ఆశీస్సులు, అందాలన్న సంకల్పంతో ఈ కార్యక్రమం చేపట్టామని అన్నారు. ఈ కార్యక్రమంలో నాగరాజు శ్రీలక్ష్మి చుక్కమ్మ, నర్మదా, అనురాధ, స్రవంతి, మాధవి దేవాలయ అర్చకులు చించుపట్ల రజనీకాంత్‌శర్మ ఆచార్యులు పాల్గొన్నారు.

## శాంతిభద్రత పరిరక్షణలో ప్రజలు సహకరించాలి




**సూర్యాపేట ప్రతినిధి, మేజర్ న్యూస్:** ప్రజలకు రక్షణ కల్పించడం, పండుగలా సమయంలో నిఘా ఉంచడం, అక్రమ రవాణా నిరోధించడం లో భాగంగా జిల్లా ఎస్పీ నరసింహ ఆదేశాల మేరకు మంగళవారం సూర్యాపేట పట్టణంలో కొత్త బస్టాండ్, హైటెక్ బస్టాండ్ ప్రాంగణాలలో, రద్దీ ప్రాంతాలు, ఫ్లై ఓవర్స్, దేవాలయాలు, కూరగాయల మార్కెట్, ముఖ్యమైన వాణిజ్య సముదాయాలలో పోలీసులు విస్తృత తనిఖీలు నిర్వహించారు. బస్సులు నిలుపు ప్రాంగణాలను, దుకాణాలు, బస్సులు, ప్రయాణికుల లగేజీ అనుమానిత వ్యక్తులను తనిఖీ చేశారు. సూర్యాపేట పట్టణ ఇన్స్పెక్టర్ వెంకటయ్య, ఎస్ఐ శివతేజ , జిల్లా పోలీస్ హై సెక్యూరిటీ విభాగం తనిఖీల్లో పాల్గొన్నారు. రెండు తెలుగు రాష్ట్రాలని కలుపుతూ ప్రధాన జాతీయ రహదారిపై రవాణా పరంగా ముఖ్య కేంద్రంగా ఉన్న సూర్యాపేట పట్టణంలో మెరుగైన భద్రత కల్పించడం, డ్రగ్స్, గంజాయి లాంటి మాదకద్రవ్యాలు, నిషేధిత పదార్థాల అక్రమ రవాణా నిరోధించడం, కొత్త వ్యక్తుల కదలికలు గుర్తించడం లో భాగంగా జిల్లా కేంద్రంలో విస్తృతంగా తనిఖీలు నిర్వహించారు. గుర్తింపు నిర్ధారణ లేని వ్యక్తులకు, అనుమానితులు లాడ్జ్ ల నందు వసతి ఇవ్వవద్దని శాంతిభద్రతల రక్షణలో ప్రజలు పోలీసులతో సహకరించాలి, గంజాయి డ్రగ్స్ లాంటి పదార్థాలు అక్రమ రవాణా జరగకుండా తనిఖీలు చేశారు. మాదకద్రవ్యాలు గుర్తించే డాగ్, పేలుడు పరదర్థాలు గుర్తించే డాగ్, బాంబ్ స్క్వాడ్ సిబ్బంది పాల్గొని బస్సులు, అనుమానిత వస్తువులు, ప్రయాణికులబ్యాగులు తనిఖీలు చేపట్టారు. ఈ తనిఖీల్లో పట్టణ ఇన్స్పెక్టర్ వెంకటయ్య, ఎస్ఐ శివతేజ, ఆర్ఎస్ఐలు అశోక, అన్వర్ రెహమాన్, సిబ్బంది పాల్గొన్నారు.

## గ్రామ అభివృద్ధియే నా ధ్యేయం..



నూతనకల్,మేజర్ న్యూస్: గ్రామ అభివృద్ధియే తన ప్రధాన ధ్యేయమని సర్పంచ్ జటంగి నాగలక్ష్మి గణేష్ యాదవ్ అన్నారు. మంగళవారం పాటి మీది వీధులలో గత కొన్ని సంవత్సరాల నుండి పెండింగ్ లో ఉన్న మురికి కాలువతో గ్రామస్తులు ఇబ్బంది పడడంతో ఎన్నికల ప్రచారంలో భాగంగా గెలిచిన వెంటనే పనులు ప్రారంభిస్తామని వార్డు సభ్యులకు తెలిపారు. గెలిచిన వెంటనే వార్డులో ఉన్న సమస్యలను తన సొంత ఖర్చులతో పరిష్కరించినట్లు వారు తెలిపారు. వార్డులో ఉన్న సమస్యలను పరిష్కరించినందుకు వార్డ్ సభ్యులు సర్పంచ్ కి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు.

## నట్టల నివారణ మందుల పంపిణీ

**భూదాన్ పోచంపల్లి, మేజర్ న్యూస్:**

రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఉచితనట్టల నివారణకార్యక్రమంలో భాగంగా మంగళవారము భూదాన్ పోచంపల్లి మండల పరిధిలోని దంతూరు గ్రామంలో సర్పంచ్ గోరుగంటి సువర్ణ రవీందర్ ఆధ్వర్యంలో మేకలకు, గొర్రెలకు ఉచితంగా నట్టల నివారణ మందులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గొర్ల కాపర్లు గ్రామ ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ బింగి పూజ శివ, కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు దోటి కుమార్ యాదవ్,పశు వైద్యాధికారి రఘు కిషోర్ ,గోపాలమిత్ర లింగ స్వామి , చందు ,వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ చీరలను పంపిణీ చేసిన సర్పంచ్



**తుర్కపల్లి , మేజర్ న్యూస్:** తుర్కపల్లి మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయం ఆవరణలో ఐకెపి ఆధ్వర్యంలో ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమాన్ని సర్పంచ్ సోమల వెంకటేశం ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు కసిర బోయిన కవిత, నాజీర్, ఐకెపి ఎపిఎం రమణ, సీసీలు, గ్రామ మహిళలు పాల్గొన్నారు.

సూర్య



# క్షేత్రస్థాయి పర్యటనలో ఒకేషనల్ విద్యార్థులు

**మునగాల,మేజర్ న్యూస్:** ప్రభుత్వ జూనియర్ కళాశాల సూర్యాపేటకు చెందిన ఒకేషనల్ విద్యార్థులు క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా మునగాల మండలం పరిధిలోని ఇందిరానగర్ గ్రామంలో గల సోలార్ పవర్ ప్లాంట్ ను మంగళవారం సందర్శించారు. ఈ కార్యక్రమకు జిల్లా విద్యాధికారి భాను నాయక్, కళాశాల ప్రిన్సిపాల్ పెరుమాళ్ళ యాదయ్య పాల్గొన్నారు. మాట్లాడుతూ కళాశాలలో ఒకేషనల్ విభాగం చదువుతున్న ఎలక్ట్రికల్ టెక్నీషియన్, ఆటోమొబైల్, ప్రథమ, ద్వితీయ సంవత్సరం విద్యార్థులు చదువుతో పాటు క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా శిక్షణ పొందుతున్నారు, తరగతి గదిలో నేరుచ్కున్న విద్యాబోధన కంటే క్షేత్రస్థాయి పర్యటనలో పలు అంశాలు విద్యార్థులకు ఎంతగానో ఉపయోగపడుతున్నాయి దీని దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం వృత్తివిద్య కోర్సులు విద్యార్థులకు ఆన్ జాబ్ శిక్షణ ఇస్తున్నారు ప్రభుత్వ ఆదేశాల మేరకు నవంబర్ డిసెంబర్ రెండు నెలలపాటు ఆయా కోర్సులకు సంబంధించిన పలు విభాగాల్లో చేత స్థాయిలో శిక్షణ పొందాలని ప్రభుత్వం నిర్ణయించింది ఈ మేరకు కళాశాలకు చెందిన ఒకేషనల్ పలు గ్రూపులు విద్యార్థులు సోలార్ పవర్ ప్లాంట్ నందు పూర్తిస్థాయి అవగాహన నేర్చుకోవడం జరుగుతంది. ఒకేషనల్ కోర్సులో చదివిన విద్యార్థులకు ప్రభుత్వ ప్రైవేటు రంగాల్లో ఉపాధి అవకాశాలు అధికంగా ఉంటున్నాయి వారు చదివిన కోర్సుకో అనుగుణంగా పలు రంగాల్లో విద్యార్థులకు మంచి అవకాశాలు ఉన్నాయని కళాశాలలో నేర్చుకున్న విద్యాబోధన కంటే క్షేత్రస్థాయిలో ఆన్ జాబ్ శిక్షణ ద్వారా తమకు ఎంతో అనుభూతి వస్తుందని విద్యార్థులు అంటున్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వృత్తి విద్యా కోర్సులకు అధిక ప్రాధాన్యతను కల్పిస్తుంది తక్కువ సమయంలోనే విద్యార్థులు ఏదో ఒక రంగంలో స్థిరపడాలన్న ఉద్దేశంతో ఇంటర్మీడియట్ స్థాయి పలు రకాల వృత్తివిద్యా కోర్సులను ప్రవేశపెట్టింది ఆయన కోర్సులో విద్యార్థులు చేరి క్రమశిక్షణతో చదువుకుంటూ క్షేత్రస్థాయి పర్యటన శిక్షణ పొంది ప్రభుత్వ ప్రైవేటు రంగంలో ఉద్యోగాలు సంపాదించి స్థిరపడుతున్నారు. రోజు రోజుల్లో ఎక్కువ మెరుగుపడుతున్నాయి ప్రభుత్వ ప్రైవేటు జూనియర్ కళాశాలలో ప్రస్తుతం కొనసాగుతున్నాయి విద్యార్థులు వారి నైపుణ్యాన్ని బట్టి ఆయా పురుషుల్లో చేరి భవిష్యత్తులో స్థిరపడుతున్నారు. ఈ కార్యక్రమంలో బి లలిత, లోడింగ్ సైదులు, చైతన్య, డాక్టర్ ఒగ్గు సతీష్, జి సతీష్ సోలార్ నిర్వాహకులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



## గరుడాద్రి వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్న బాలునాయక్



**దేవరకొండ, మేజర్ న్యూస్:** వైకుంఠ ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని మంగళవారం దేవరకొండ పట్టణంలోని శ్రీ గరుడాద్రి వెంకటేశ్వర స్వామి వారి ఆలయాన్ని సందర్శించి ఎమ్మెల్యే బాలు నాయక్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటి చైర్మన్ అల్లంపల్లి నర్సింహా, ప్రధాన కార్యదర్శి దొడ్డి అశోక్, కోశాదికారి సిరందాస్ కృష్ణయ్య, పట్టణ మాజీ సర్పంచ్ పున్న వెంకటేశ్వర్లు,యువజన కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు కిన్నెర హరికృష్ణ, నాయకులు డాక్టర్ వేణుధర్ రెడ్డి, పున్నబోయిన సైదులు, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# యువజన కాంగ్రెస్ అభ్యర్థులకు ఘన సన్మానం

**మునుగోడు,మేజర్ న్యూస్:** నల్లగొండ పట్టణంలోని మనోరమ హెూటల్లో యువజన కాంగ్రెస్ జిల్లా విస్తృత స్థాయి కార్యవర్గ సమావేశం జరిగింది. ఈసందర్భంగా నల్లగొండ జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు మేకల ప్రమోద్ రెడ్డి ఆధ్వర్యంలో గ్రామ పంచాయతీ సర్పంచ్ ఎన్నికల్లో పోటీ చేసి గెలుపొందిన యువజన కాంగ్రెస్ అభ్యర్థులను ఘనంగా సన్మానించారు. ముఖ్య అతిథులుగా అఖిల భారత యువజన కాంగ్రెస్ కార్యదర్శి తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ ఇంచార్జ్ కె.ఆర్. భవ్య, తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షులు జక్కిడి శివ చరణ్ రెడ్డి, ఉపాధ్యక్షులు పొన్నం తరుణ్ గౌడ్, తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శులు %ఉ% నల్లగొండ జిల్లా ఇంచార్జులు దుబ్బాక చంద్రిక,పాలడుగు నాగార్జున, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెద్దగోని మౌనిక, రాష్ట్ర కార్యదర్శి కొర్ర గౌతమిలు పాల్గొని మాట్లాడుతూ యువజన కాంగ్రెస్ కార్యకర్తలకు ఐవైసి యాప్ వినియోగంపై అవగాహన కల్పించారు. కార్యక్రమాల ప్రచారం ఐవైసి యాప్ ద్వారా మరింత సులభంగా, వేగంగా నిర్వహించుకోవచ్చని, ప్రతి కార్యకర్త ఈ డిజిటల్ వేదికను సమర్థవంతంగా ఉపయోగించుకోవాలని సూచించారు. భవిష్యత్తులో గ్రామస్థాయిలో కాంగ్రెస్ పార్టీ ఆలోచనలు, యువజన కాంగ్రెస్ కార్యక్రమాలను ప్రజల మధ్య మరింత బలం గా తీసుకెళ్లాలని నేతలు పిలుపునిచ్చారు.అనంతరం నల్గొండ జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు మేకల ప్రమోద్ రెడ్డి మాట్లాడుతూ, గ్రామస్థాయి నుండి రాష్ట్ర స్థాయివరకు యువజన కాంగ్రెస్ను మరింత బలోపేతం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో నల్లగొండ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు మామిడి కార్తీక్, మునుగోడు నియోజకవర్గ అధ్యక్షుడు అబ్బనబోయిన రామకృష్ణ, నకిరేకల్ నియోజకవర్గ అధ్యక్షుడు ఏనుగు రఘుమా రెడ్డి, నాగార్జునసాగర్ నియోజకవర్గ అధ్యక్షుడు మల్రెడ్డి భానుచందర్ రెడ్డి, మిర్యాలగూడ నియోజకవర్గ అధ్యక్షుడు అజహరుద్దీన్, దేవరకొండ నియోజకవర్గ అధ్యక్షుడు కిన్నెర హరికృష్ణ హాజరయ్యారు.



## ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక చింతన కలిగి ఉండాలి



**మునగాల,మేజర్ న్యూస్ :** మునగాల మండల పరిధిలోని నరసింహాపురం గ్రామంలో వేంచేసి ఉన్న స్వయంభు శ్రీ కోదండరామ స్వామి దేవాలయం లో ముక్కోటి వైకుంఠ ఏకాదశి సందర్భంగా ఉత్తర ద్వార దర్శనం ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున భక్తులు మంగళవారం తెల్లవారుజామున నాలుగు గంటలకే పోటెత్తారు. అదేవిధంగా. ధనుర్మాసం సందర్భంగా. ఆలయంలో వేంచేసి ఉన్న స్వయంభు శ్రీ గోదాదేవి. శ్రీకృష్ణ ల సంక్రాంతికి. జరిగే. శాశ్వత కళ్యాణానికి గ్రామ సర్పంచ్ వేమూరి సత్యనారాయణ 10116 రూపాయలు. ఆలయ ప్రధాన అర్చకులు శ్రీ ముడుంబై శేషాచార్యులు కు అందజేశారు , సత్యనారాయణ మాట్లాడుతూ. ప్రతి ఒక్కరు ఆధ్యాత్మిక చింతన తో పాటు సామాజిక బాధ్యత కలిగి ఉండాలని గ్రామంలో ధనుర్మాసంలో 30 రోజులు తెల్లవారుజామున స్వామివారికి. ఐదు గంటలకే నైవేద్య కార్యక్రమం ప్రతిరోజు మూడు ప్రసాదాలను అందించడం ఒక ప్రత్యేకత అని అన్నారు. ఈ సందర్భంగా ఆలయానికి విచ్చేసిన భక్తులకు.ఆలయ ప్రధానఅర్చకులు తీర్థప్రసాదాలు అందించారు . ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున మహిళా భక్తులతో పాటు గ్రామంలో ఉన్న యువకులువివిధ గ్రామాల నుంచి భక్తులు విచ్చేశారు.

## కనకదుర్గ అమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే



**చిట్యాల,మేజర్ న్యూస్:** వైకుంఠ ఏకాదశి సందర్భంగా చిట్యాల పట్టణంలోని కనకదుర్గ అమ్మవారిని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం మంగళవారం దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అసెంబ్లీ సమావేశాల్లో పాల్గొని హైదరాబాద్ నుండి నకిరేకల్ కు వెళ్తున్న ఎమ్మెల్యేకు ముందుగా గుడి చైర్మన్ మారగోని ఆంజనేయులు గౌడ్ స్వాగతం పలికి సత్కరించారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ మాజీ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి, నాయకులు పోకల దేవదాసు, జడల చిన్న మల్లయ్య, వనమా వెంకటేశ్వర్లు, కాటం వెంకటేశం, పాటి మాధవరెడ్డి, ఎద్దులపురి కృష్ణ, బెల్లి సత్తయ్య, కోనేటి కృష్ణ, కుక్కల మోహన్, బొబ్బల రామ్ రెడ్డి, జిట్టా చంద్రకాంత్, రెముడాల లింగస్వామి, జగిని భిక్షం రెడ్డి, రెముడాల మధు, దేశపాక రాజేష్, ఇబ్రహీం, చోల్లేటి శ్రీకాంత్, కోమటిరెడ్డి అమరేందర్ రెడ్డి, పాల చినస్వామి, కోనేటి ఎల్లయ్య, సిల్వర్ శేఖర్, ఏనుగు అంజిరెడ్డి, రావుల విజయభాస్కర్ రెడ్డి, డైరెక్టర్లు గంజి వెంకటేశం, రుద్రారపు లింగస్వామి, అర్చకులు దుర్గేష్ శర్మ పాల్గొన్నారు.

## జిల్లాస్థాయి బాలలవిద్యావైజ్ఞానిక ప్రదర్శన



**నేరేడుచర్ల ,మేజర్ న్యూస్:** జిల్లాస్థాయి బాలలవిద్యావైజ్ఞానిక ప్రదర్శనకు పీఎంశ్రీ జిల్లాపరిషత్ ఉన్నతపాఠశాల విద్యార్థులు తమ సైన్స్ ప్రయోగాల పరికరాలతో వివిఎం హైస్కూల్ హుజూర్నగర్ నకు తరలివెళ్లారు. ప్రధానోపాధ్యాయులు బట్టు మధు మాట్లాడుతూ జిల్లాస్థాయి విద్యవైజ్ఞానికప్రదర్శనశాలలో విద్యార్థులు సృజనాత్మకతతో కూడిన నూతనఆవిష్కరణలను రెండు రోజులు ప్రదర్శించనున్నారని,విద్యార్థుల్లో సైన్స్ ప్రయోగాలు, మరియు వివిధరకాల కాలుష్యాలు అనర్థాలు,భూతాపం,వాతావరణ విపత్తులు తదితర అంశాలపట్ల శాస్త్రీయఅవగాహనపెంచుకునే వీలవుతుందని అన్నారు కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఎం జానకి రాములు ఆర్ శౌరి కట్టా వెంకటేశ్వరరావు ఎం మాధవి కె వెంకటరెడ్డి ఎస్ డి అఫ్రూన్ ఎం యాదగిరి వినోద్ లాల్ సాహెబ్ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## జీవాలకు నట్టల నివారణ మందుల పంపిణీ



**భూదాన్ పోచంపల్లి, మేజర్ న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఉచిత నట్టల నివారణ కార్యక్రమంలో భాగంగా మంగళవారం భూదాన్ పోచంపల్లి మండల పరిధిలోని కనుముక్కుల గ్రామంలో సర్పంచ్ చుక్క శోభ శంకర్ ఆధ్వర్యంలో 105 మేకలకు, 1160 గొర్రెలకు ఉచితంగా నట్టల నివారణ మందులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గొర్ల కాపర్లు గ్రామ ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పాక మల్లేష్ యాదవ్ , గొర్రెల కాపరుల అధ్యక్షుడు పాక రమేష్ యాదవ్, మండల పశు వైద్యాధికారి శ్రీనివాస్ ఎల్ ఎస్ ఏ రమేష్, నవనీత ,యాదయ్య , మధు ,శ్రీధర్, మహేష్ ఐలయ్య,వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# శ్రామికవర్గ నిరంతర పోరాటాలే 100 సంవత్సరాల కమ్యూనిస్టు ఉద్యమ చరిత్ర

**నేరేడుచర్ల ,మేజర్ న్యూస్:** అడుగు అడుగున నిర్బంధాలతో, ప్రతినిత్యం శత్రువుల దాడుల మధ్యన జరిగిన పోరాటాల విజయాలు 100 సంవత్సరాల కమ్యూనిస్టు ఉద్యమ చరిత్ర అని సీపీఐ(ఎం.ఎల్) మాస్ లైన్ రాష్ట్ర కార్యదర్శి పోటు రంగారావు అన్నారు నేరేడుచర్ల పట్టణంలోని ఉత్తమ్ పద్మావతి నగర్ లో సీపీఐ ఎం.ఎల్ మాస్ లైన్ సూర్యాపేట జిల్లా కమిటీ ఆధ్వర్యంలో వందేళ్ళ కమ్యూనిస్టు ఉద్యమం గుణపాఠాలు-కర్తవ్యాలుఅనే అంశంపై జిల్లా సదస్సు సీపీఐ ఎం.ఎల్ మాస్ లైన్ పార్టీ జిల్లా కార్యదర్శి కొత్తపల్లి శివ కుమార్ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సీపీఐఎం.ఎల్ మాస్ లైన్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ రంగారావు మాట్లా డుతూ శత్రునిర్బంధాలను తట్టుకొని, పెట్టుబడిదారీ వ్యవస్థను బద్దలు కొట్టడంలో కమ్యూనిస్టు పార్టీది ముఖ్య పాత్ర అన్నారు. స్వాతంత్ర్య పోరాటంలో కూడా బ్రిటిష్ దొరలను ఎదిరించడంలో ముందున్నది కూడా కమ్యూనిస్టు పార్టీ అన్నారు1964 లో విప్లవపార్టీ అని చెప్పుకున్న సిపిఎం పార్టీ కూడా రివిజనిస్ట్ బాట పట్టడంతో 69 మరొక చీలిక ఏర్పడి ఎం.ఎల్ పార్టీగా ఏర్పడింది అన్నారు. ఈ విప్లవ పార్టీలలో కూడా అవకాశవాదం, అతివాద మితవాద పెడ ధోరణుల పొడచూపి విప్లవోద్యమం అనేక నష్టాల పాలయిందని ఆయన ఆవేదన చెందారు.పీడిత ప్రజా విముక్తి కోసం, పెట్టుబడిదారీ వ్యవస్థ ధ్వంసం కోసం సీపీఐ ఎం.ఎల్ మాస్ లైన్ నిరంతరం ఉద్యమాలు కొనసాగిస్తుందని అన్నారు. ప్రజల మధ్య కులము మతం అంటూ చిచ్చుపెట్టిన, ప్రజాస్వామిక హక్కుల కోసం పార్టీ నిరంతరం కృషి చేస్తుందని ఆయన అన్నారు.నేడు కేంద్రంలో ఉన్నటువంటి బిజెపి ప్రభుత్వం 100 సంవత్సరాలుగా కార్మికులు సాధించుకున్న ఎనిమిది గంటల పని హక్కును ఒక




కలం పోటుతో నాలుగు లేబర్ కోడ్లుగా విభజించిందని అన్నారు. అదేవిధంగా పేద ప్రజలకు అంతో ఇంతో ఉపాధి లభిస్తున్నటువంటి ఉపాధి హామీ చట్టాన్ని కూడా రద్దుచేసి కేవలం ఒక పథకంగా రూపొందించి పేద ప్రజలకు పని దొరక్కుండా చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పిఓడబ్ల్యు జిల్లా ప్రధాన కార్య దర్శి కొత్తపల్లి రేణుక, పిడిఎస్యు రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎర్ర అఖిల్ కుమార్, పార్టీ జిల్లా నాయకులు పేర్ల నాగయ్య, పార్టీ డివిజన్ కార్యదర్శి వాస పల్లయ్య, టియుసిఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు గొడ్డలి నర్సయ్య, సయ్యద్ హుస్సేన్, పివైఎల్ జిల్లాఅధ్యక్షులు వాస కర్ణాకర్,పార్టీ డివిజన్ నాయకులు అంబటి బిక్షం, పిడిఎస్యు రాష్ట్ర నాయకులు చందర్‌రావు, పిఓడబ్ల్యు డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు లక్ష్మీ,పావని, రేష్మ, శ్యామల,సత్తెమ్మ, విజయ్ రజాక్, సైదులు,పాల్గొన్నారు.

# ఘనంగా దామినేని బోస్ 42వ వర్ధంతి



**నేరేడుచర్ల, మేజర్ న్యూస్:** నేరేడుచర్ల పట్టణ సిపిఎం పార్టీ నాయకులు దామినేని బోసు 42వ వర్ధంతి కార్యక్రమాన్ని పట్టణంలోని బోసు స్థూపం వద్ద జెండా ఆవిష్కరించి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ నేరేడుచర్లలో పార్టీ నిర్మాణంలో ఒకరుగా ఆనాటి కాంగ్రెస్ ఆగడాలను ఎదుర్కొంటూ పార్టీ పటిష్టతకు, పార్టీని పెంపొందించేందుకు పాటుపడ్డ నాయకుడు రోడ్డు ప్రమాదంలో మృతి చెందడం బాధాకరం అన్నారు.ఆనాటి కాంగ్రెస్ ఆగడాలను ఎదుర్కొనినిలబడ్డ వీరుడు బోసు అన్నారు. బోసు కుటుంబం పార్టీ కోసం చేసిన త్యాగం మరువలేనిదన్నారు.కార్యక్రమంలో మాజీ ఎంపీపీ పారేపల్లి శేఖర్రావు, సిపిఎం టౌన్ కార్యదర్శి కొదమకొండ నాగేష్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుణకం చిన్న వెంకటరెడ్డి, టిఆర్ఎస్ మండల కార్యదర్శి నాగండ్ల శ్రీధర్, దామినేని సోదరులు ప్రసాదు, సుబ్బారావు, తిరుపతయ్య, శ్రీను, సుంకర క్రాంతి కుమార్, కుంకు శీను చిన్నయ్య, మీనయ్య, చిలక రాజు శీను, మధు, రోజా, ఆదిలక్ష్మి, జంగయ్య, పాతూరు శ్రీనివాస్, ఆఫీస్, చిత్తనూరు సైదులు, రామ్మూర్తి, సులవ యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# సీఎం సహాయనిధి చెక్కు అందజేత



**మునుగోడు,మేజర్ న్యూస్:** మునుగోడు పట్టణ కేంద్రానికి చెందిన నడింపల్లి శ్రీనివాసులు అనారోగ్యంతో బాధపడుతూ స్థానిక పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకుల ద్వారా మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి కలిశారు. వెంటనే స్పందించిన ఎంఎల్ఏ శ్రీనివాసుల ఆపరేషన్‌కు అవసరమైన రూ. 2,50,000 తెలిసి ను సీఎం సహాయనిధి నుంచి మంజూరు చేయించారు. మంగళవారం పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శ్రీనివాసుల నివాసానికి వెళ్లి ఎల్ఓసి పత్రాన్ని కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ మాజీ జిల్లా అధ్యక్షుడు పాల్వాయి జితేందర్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ జిట్టగోని యాదయ్య, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు సాగర్ల లింగస్వామి, మాజీ సర్పంచులు మిర్యాల వెంకన్న, పందుల నరసింహ, మాజీ కో-ఆప్షన్ సభ్యుడు ఎండి అన్వర్, పందుల మల్లేష్, వార్డ్ మెంబర్లు పందుల గంగాధర్, పందుల ప్రియాంక, లింగస్వామి, బీసం గంగరాజు, అబ్బరబోయిన బాలకృష్ణ, పందుల రంజిత్, నాయకులు పందుల అశోక్, చిలువేరు సుదర్శన్, రేవెల్లి సైదులు, గ్రేగోరి దుబ్బ, ప్రభాకర్ దుబ్బ, దుబ్బ రవి, కట్ట రాజు తదితరులు పాల్గొన్నారు.

# మద్యం మత్తులో వాహనాలు నడిపితే జైలుకే



**పెన్ పహాడ్, మేజర్ న్యూస్:** బహిరంగ ప్రదేశంలో మద్యం తాగుతున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటున్నామని మండల ఎస్ఐ కస్తాల గోపి కృష్ణ ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బహిరంగ ప్రదేశంలో మద్యం తాగుతూ సామాన్యులను ఇబ్బందులకు గురిచేస్తున్న వారిపై ప్రత్యేక నిఘా ఉంచామని, కొత్త సంవత్సర వేడుకలను ప్రశాంత వాతావర ణంలో జరుపుకోవాలని, మందుబాబులపై కేసులు నమోదు చేస్తున్నామని అన్నారు. బహిరంగ మద్యపానంపై, మద్యం తాగి వాహనాలు (డ్రంకెన్ డ్రైవ్) నడుపుతున్న వారిపై చట్టప్రకారం వ్యవహరిస్తామని అన్నారు. గ్రామ శివారులు, నిర్మానుష్య ప్రాంతాలు, ఆట స్థలాలు, పాఠశాలల ప్రాంగణాలు, చెరువు కట్టలు, మూసి నది లాంటి ప్రాంతాల్లో సిబ్బంది ప్రత్యేక పెట్రోలింగ్ నిర్వహిస్తారని అన్నారు. అనుమానితులను విధిగా తనిఖీ చేస్తున్నామని, ఆరుబయట మద్యం తాగేవారి సమాచారం పోలీసు వారికి తెలియజేయాలని అన్నారు. మద్యం ప్రియు లు ఆరుబయట మద్యం త్రాగడం మానుకోవాలని ఇలాంటి చర్యలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. మద్యంతాగి వాహ నాలు నడపడం వల్ల రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయి కావున మద్యం తాగి వాహనాలు నడపవద్దని తెలిపారు. మద్యం తాగి వాహనాలు నడిపితే జైలుకు పంపడం జరుగుతుందని హెచ్చరించారు.

# కళ్యాణ లక్ష్మి పథకం పేదలకు వరం



**చింతపల్లి, మేజర్ న్యూస్:** కళ్యాణ లక్ష్మి పథకం పేదలకు వరమని చింతపల్లి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు అంగిరేకుల. నాగభూషణం అన్నారు. మంగళవారం దేవరకొండ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే . బాలు నాయక్ చేతుల మీదుగా చింతపల్లి మండలానికి చెందిన కుటుంబాలకి కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ చేశారు. మాజీ ఎంపీపీ కొండూరు. భవాని పవన్ కుమార్, మాజీ సర్పంచ్ లు శ్రీనివాస్ యాదవ్, జితేందర్ రెడ్డి, చింతపల్లి మండల కాంగ్రెస్ నాయకులు, లబ్ధిదారులు తదితరులు ఉన్నారు.

# టైర్ల కంపెనీలను మూసివేయాలి



**బొమ్మలరామారం, మేజర్ న్యూస్** :బొమ్మలరామారం మండలంలోని రంగాపూర్ గ్రామపంచాయతీ పరిధిలోని ఉన్నటువంటి మూడు టైర్ల కంపెనీలను మూసివేయాలని మండల సర్పంచ్ కట్ట ఉమాదేవి శ్రీకాంత్ గౌడ్ ఆధ్వర్యం లో మంగళవారం స్థానిక తాసిల్దార్, శ్రీనివాసరావు, ఎంపీడీవో రాజ తివిక్రమ్, ఎస్సై శ్రీశైలంలకు వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ మాట్లాడుతూ..మూడు టైర్ల కంపెనీల వల్ల బొమ్మలరామారం తోపాటు చుట్టుపక్కల ప్రజలకు కంపెనీల నుండి వెలువడే వ్యర్థ కాలుష్యం వల్ల దుర్వాసనతో ప్రజలు తీవ్ర అనారోగ్యాలకు గురవుతున్నారన్నారు. కంపెనీలు వెదజల్లే పొగతో పంటపొలాలు దెబ్బ తింటున్నాయాన్నారు.ఈ సమస్యను వెంటనే జిల్లా కలెక్టర్ స్పందించి కంపెనీలపై చట్టపైన చర్యలు తీసుకొని మూసివేయాలని గ్రామ స్తులు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఎల్లబోయిన జంగయ్య, మాజీ సింగల్ విండో చైర్మన్ బాల్ నరసింహ, యూత్ నాయకులు తెల్లబోయిన విశ్వనాథ్, దొంతిపల్లి వంశి రెడ్డి, ఎల్లబోయిన హరిబాబు, జూపల్లి బాలరాజ్ పాల్గొన్నారు.

# కార్మికులకు కనీస వేతనాలు అమలు చేయాలి



**విశ్వంభర, మేళ్లచెర్వు:** రెయిన్ (ప్రియ సిమెంట్) లో పని చేసే ప్యాకింగ్, లోడింగ్ కాంట్రాక్ట్ కార్మికులకు కనీస వేతనాలు అమలు చేయాలని సిఐటియు జిల్లా కార్యదర్శి నెమ్మాది వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు.మంగళవారం నాడు దొండపాడ్ గ్రామం లో రెయిన్ సిమెంట్స్ కార్మికుల సమస్యలపై కంపెనీ సిమెంట్ డిజిఎంకు వినతి పత్రం సిఐటియు ఆధ్వర్యంలో అందజేశారు.ఈ సందర్భంగా నెమ్మాది మాట్లాడుతూ గత 15బి20 ఏళ్ల నుంచి కంపెనీ లో పని చేస్తున్న కార్మికులకు పెరిగిన నిత్యావసర ధరలకు అనుగుణంగా కనీస వేతనాలు పెంచాల్సింది ఉన్నా కానీ కనీసం డిమాండ్ నోటీస్ కూడా తీసు కోకుం డా నిర్లక్ష్యం గా యాజమాన్యం ఉంటుందని ఆయన అన్నారు.. ఆరునెలల ఒక సారి పెరిగే కరువు భత్యం కూడ అమలు చేయడం లేదని, ఐదు సవంత్సరాలు పని చేసిన కార్మికులను పర్మినెంట్ చేయాలని ఉన్నపటికి కాంట్రాక్ట్ కాస్మికులుగానే చూస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు..ఈ సందర్భంగా నూతన కమిటీ వేయడం జరిగింది.ఈ సందర్భంగా సిమెంట్ క్లస్టర్ కన్వీనర్ సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి వి సైదులు, శీలం శ్రీను, తీగల శ్రీను, చిన్న హుస్సేన్, వీరబాబు, సైదారావు, రావూరి శ్రీను, ఇస్మాయిల్ పాల్గొన్నారు.

# డంపింగ్ యార్డ్ తొలగిచాలని ఆందోళన



**చిట్యాల, మేజర్ న్యూస్:** చిట్యాల మున్సిపాలిటీ ఒకటో వార్డు శివనేని గూడెంలో ఏర్పాటుచేసిన డంపింగ్ యార్డ్ ను వెంటనే ఎత్తివేయాలని చెత్తతో నిండిన ట్రాక్టర్లను తీసుకొచ్చి కార్యాలయం ముందు పోసి ధర్నా నిర్వహించారు. ఈ డంపింగ్ యార్డ్ వలన ఊరికి దగ్గరగా ఉండి గ్రామ ప్రజలు అనారోగ్య సమస్యలకు గురవుతున్నారని శ్వాస కోస వ్యాధులతో అనేకమంది హాస్పిటల్ పాలయ్యారని చిన్నపిల్లలు ముసలి వాళ్లు తీవ్ర ఇబ్బంది పడుతున్నారని ఇది ఊరికి ప్రమాదంగా మారిందని ప్రజల ప్రాణాలకు నష్టం కలిగించే విధంగా క్యాన్సర్ బారిన పడే ప్రమాదం ఉందనిగతంలో అనేకసార్లు అధికారులకు అధికార పార్టీ నాయకులకు విన్నవించిన చలనం లేదని తెలిపారు. డంపింగ్ యార్డ్ ను తొలగించేంతవరకు ఆందోళన ఉదృతం చేస్తామని విద్యా వేత్తడా. రుద్రవరం లింగస్వామి తెలిపారు.అనంతరం మున్సిపల్ కమిషనర్ ఆందోళనకారుల ముందుకు వచ్చి సమస్యలు పరిష్కరించడానికి కృషి చేస్తానని,ఆర్డీవో తో మాట్లాడి డంపింగ్ యార్డు తొలగించే ప్రయత్నం చేస్తున్నాను హామీ ఇచ్చారు అనంతరం ఆందోళన కార్యక్రమాన్ని విరమించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం మున్సిపాటి కార్యదర్శి బొబ్బిలి సుధాకర్ రెడ్డి, కన్నె బోయిన శ్రీశైలం,రుద్రవరం రాములు, రుద్రవరం యాదయ్య, రుద్రవరం సునీల్, రుద్రవరం దశరథ, పాలమాకుల అర్జున్, గుండాల యాదయ్య,రుద్రవరం నరేష్,నాగిళ్ల మహేందర్, రుద్రవరం మధు, కన్నెబోయిన మురళి, రుద్రవరం వంశీ, రుద్రవరం శ్రీకాంత్, రుద్రవరం నవీన్, తదితరులు పాల్గొన్నారు.